కర్నూలు | నంద్యాల
వార్త
7 అక్టోబరు, 2022 శుక్రవారం పేజీలు 4

# బన్ని ఉత్సవాల సందర్భంగా భారీ భద్రత ఏర్పాట్లు..





**హొళగుంద, అక్టోబరు 6, ప్రభాతవార్త :** దేవరగట్టు బన్ని ఉత్సవాల భద్రత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు ఐఏఎస్,జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐపిఎస్‌లు సిసి కెమెరాల కంట్రోల్ రూంను పరిశీలించారు. బుధవారం రాత్రి దేవరగట్టులో బన్ని ఉత్సవం ప్రదేశాన్ని శ్రీ మాలమల్లేశ్వర స్వామి దేవాలయం మెట్లను,ట్రాఫిక్ పార్కింగ్ ప్రదేశాలు, గాయాలపాలైన వారికి అందించే ప్రథమ చికిత్స కేంద్రాలను కలెక్టర్ కోటేశ్వరరావు,ఎస్పీ సిద్దార్థ్ కౌశల్‌లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంబంధిత ఆయా శాఖల అధికారులకు సూచనలు, సలహాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ అడిషనల్ ఎస్పీ శ్రీకృష్ణకాంత్ పటేల్ ఐపిఎస్,ఆదోని ఆర్డీఓ రామకృష్ణారెడ్డి, డిఎస్పీలు వినోద్‌కుమార్,ఇలియాస్ భాషా, స్మృతి, ఆలూరు సిఐ ఈశ్వరయ్య,హొళగుంద ఎస్ఐ అబ్దుల్ జహీర్ తదితరులున్నారు.



రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన హొళగుంద మండలంలోని దేవరగట్టులో వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్ని ఉత్సవాలు ఆది నుండి వచ్చిన ఆచారమే గెలిచింది. అధికారుల ఆదేశాలను పట్టించుకోని భక్తులతో అత్యంత ఉద్వేగంగా..ఉత్కంఠభరితంగా సాగిన కర్రల సమరంలో దేవరగట్టు నెత్తురోడింది. విజయోత్సవంలో భాగంగా జరిగిన జైత్రయాత్రలో గట్టుపై రక్తం చిందింది. మాలమల్లేశ్వర స్వాముల కళ్యాణోత్సవ ఊరేగింపులో దాదాపు 86మందికి గాయాలు కాగా అనారోగ్యంతో కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా శిరుగుప్ప తాలుక మాటసుగూర్ గ్రామానికి చెందిన రవీంద్రరెడ్డి(17) మృతిచెందాడు. ఈ కర్రల సమరంలో రక్తపాతాన్ని తగ్గించేందుకు జిల్లా పోలీసులు,అధికార యంత్రాంగం చేసిన చర్యలు ఈ ఏడాది కూడ అనుకున్నంత ఫలితం ఇవ్వకపోగా అనాధిగా వస్తున్న ఆచారమే పైచేయిగా నిలిచింది.

• వివరాలు 2లో

- పోలీసు బలగాలున్నా నెత్తురోడిన భక్తుల తలలు
- రింగుకర్రల సమరంలో 86 మందికి గాయాలు
- ఏగుమందికి తీవ్రగాయాలు
- అనారోగ్యంతో కర్ణాటక వాసి మృతి

**ఆలూరు /హొళగుంద, ప్రభాతవార్త :**

# దేవరగట్టులో.. భక్తులదే..పట్టు..!



## వైభవంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు..

**- కన్నులపండవగా రావణ కుంభకర్ణ దహనోత్సవం**





**ఆదోనిటౌన్, అక్టోబర్06, ప్రభాతవార్త :** విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుడిపై గెలిచిన సందం ర్భమే గాక, పాండవులు వనవాసం వెళ్తూ జమ్మిచెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భంగా రావణ వధ, జమ్మి ఆకుల పూజ చేయడం ఆచారం. అదేవిధంగా జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసుడితో తొమ్మిది రోజులు యుద్ధం చేసి అతడిని వధించి విజయం సాధించిన సందర్భంగా పదో రోజు ప్రజలంతా సంతోషంగా పండగ జరుపుకున్నారు. ఈ మేరకు పట్టణంలో దసరా పండగను పురస్కరించుకుని తొమ్మిది రోజులపాటు నిర్వహించిన దేవీ శరన్నవ రాత్రోత్సవాలు బుధవారం వైభవోపేతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఉదయం ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. షమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ మైదానం, ఫారెస్ట్‌లైన్ అంబాభవానీ ఆలయ ఆవరణలో రావణ కుంభకర్ణ దహనోత్సవాలు ఘనంగా జరిగాయి. అదేవిధంగా కిలిచినపేట అంబాభవానీ ఆలయం వద్ద రథోత్సవం కూడా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి పూజలు చేశారు. అనంతరం దాదాపు వంద అడుగుల దూరంలో ప్రత్యేక వేదిక వదద ఏర్పాటు చేసిన రామబాణ్నాన్ని ఉత్సవకమిటీ నాయకులు, పట్టణ ప్రముకులతో కలిసి వెలిగించారు. దీంతో రావణ, కుంభకర్ణ విగ్రహాలు నిమిషాల వ్యవధిలో దగ్ధమయ్యాయి. ఈ సందర్భంగా పలు రంగులు విరజిమ్మే బాణాలు ఒక్కసారిగా పెద్ద శబ్దాలతో పేలడం చూపరులకు కనువిందు కలిగించాయి. మైదానమంతా జై శ్రీరామ్‌నామస్మరణతో హోరెత్తింది. మున్సిపల్ మైదానంలో దసరా శరన్నవ రాత్రోత్సవాల సమితి వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశాయి. మహిషాసుర సంహారం నాటిక అందరినీ ఆకట్టుకుంది. చిన్నారులు ప్రదర్శనలు తిలకించిన వారికి ఎమ్మెల్యే వారికి ప్రోత్సాహకాలు అందించారు. అంతకముందు రావణ, కుంభకర్ణ దహనోత్సవానికి ఎమ్మెల్యేతో పాటు ప్రత్యేక పూజారి గురురాజ ఆచారి పూజలు చేశారు. అనంతరం వంద అడుగుల దూరంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి నిప్పు అటించారు.

**మండగలు సమైక్యతకు ప్రతిబింబాలు – ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి**

సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే పండగలు సమైక్యతకు ప్రతిబింబాలని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ మైదానంలో ఆయన ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు. యేడాదికొకసారి వేలాదిమంఇ ఒకే చోటుకు చేరుకనుఇ పండగ శుభాకాంక్షలు చెప్పుకోవడం తనకెంతో ఆనందం కలిగిస్తోందన్నారు. ఉత్సవాల్లో అన్నివర్గాల వారు పాల్గొనడంతో ప్రజల మధ్య సమైక్యత బలపడుతుందన్నారు. తాను ప్రజల మనిషి నేనని ఎప్పుడూ ఏ అవసరం ఉన్నా నేరుగా తనను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత, వాల్మీకి కార్పొరేషన్ చైర్మెన్ మధుసూదన్, నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, దేవా, నకేతాశ్యామ్ ప్రసాద్, ఉత్సవకమిటీ నాయకులు కునిగిరి నీలకంఠ, విక్రమ్, ఎం.డి.బసవరాజస్వామి తదితరులు పాల్గొన్నారు.

**– ఘనంగా నిమజ్జనోత్సవం**

పట్టణంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొలువుదీరిన అమ్మ వార్లను గురువారం నిమజ్జనోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. పట్టణంలో దాదాపు 28 చోట్ల ఆయా వీధుల్లో ఆయా ఆలయాల్లో ప్రత్యే కంగా కొలువుదీరిన అమ్మవార్లను పురవీధుల్లో ఊరేగించారు. చిన్నహరి వాణం సమీపంలోని వినాయకఘాట్ వద్ద అమ్మవారి విగ్రహాలకు నిమజ్జ నోత్సవం నిర్వహించారు. స్వకుళసాలె సమాజ సంఘం, ఆయా కాలనీ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు..!

**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం**



**హాలహర్వి, అక్టోబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాడని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం మండల కేంద్రమైన హాలహర్విలో రైతు భరోసా కేంద్రంలో రైతులకు సబ్సీడీ కింద శనగ విత్తనాలను మంత్రి గుమ్మనూరు జయరాం,సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామిల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం నూతన వైసిపి కార్యాలయాన్ని వైకాపా నాయకులు భీమప్పచౌదరి ఆద్వర్యంలో మంత్రి జయరాం, సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. తదనంతరం గూళ్యం గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈశ్వర స్వామి,శ్రీ గాదిలింగేశ్వర స్వామిలను దర్శించుకున్నారు. అలాగే కాంప్లెక్స్ షాపులను, కన్నడ పాఠశాలను ప్రారంభించారు. అనంతరం గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తుందని ఇంట్లో ప్రతిఒక్కరు ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలు పొందుతు న్నారని కావున వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీని గెలిపిస్తే మరెన్నో పథకాలు మన జగనన్న అందిస్తారన్నారు. రాష్ట్ర అభివృద్ధి వైసిపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఆంటోని, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, బిసి కార్పొరేషనన్ డైరెక్టర్ బజార్,సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు,జడ్‌పిటిసి లింగప్ప,ఎంపిపి నెట్టెకంటమ్మ, మండల కన్వీనర్ భీమాచౌదరి,రాజశేఖర్, దుర్గప్ప, రాముడు, సర్పంచ్‌లు ఓబులేష్, ఉలిగమ్మ, వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం..!

**- 48 గంటల్లో మరో వాయుగుండం**



**నంద్యాల విద్య, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** వరుస వాయుగుండాలతో ఆంధ్రప్రదేశ్ తడిసిముద్ద వుతుంది. మరో వాయుగుండం తాకనుందనే సమాచారంతో ప్రజలను మరింత భయకంపితులను చేస్తుంది. ఇప్పటికే జలాశయాలు అవసరానికి మించి ప్రవహిస్తునా ్నయి. పంట పొలాలు నీటిలోనే నానుతు న్నాయి. ఎక్కడ చూసినా వర్షంనీరే కనిపిస్తుంది. వాయుగుండ ప్రభావంతో మరో 48 గంటల్లో భారీవర్షాలు పడనున్నాయని వాతావరణ హెచ్చరిక చేసింది. పశ్చిమమధ్య బంగాళఖాతంలో అల్పపీడనం కొనసాగుతుంది. ఉపరితల అవర్తనం, ద్రోణి విస్తరించాయి. లోతట్టు ప్రాంతాలన్ని జలమయం అయా ్యయి. అల్పపీడనం ప్రస్తుతానికి మచిలిపట్నానికి సమీపంలో ఆంధ్రప్రదేశ్ తీరాన్ని అనుకకొని కొనసాగుతుంది. రాత్రి సమయాల్లో కోసా ్తంధ్ర, రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలో జోరుగా వర్షాలు కురిసే పరిస్థితి ఏర్పడింది. వర్షాల నేపథ్యంలో అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఐఎండి సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని పేర్కొన్నారు. సముద్రపు అలలు 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల అవర్తనం కొనసాగుతుందన్నారు. కొని ్నచోట్ల భారీ వర్షాలు కూడ నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రాలు తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉండడంతో ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు.

# జిల్లా కేంద్రమైన నంద్యాల జలమయం..





**నంద్యాల, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో గత రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పల్లెలతో పాటు పట్టణాలన్ని జలమయం అయ్యాయి. రోడ్లన్ని నీటితో నిండిపోయింది. పడవలు ప్రయాణించే స్థాయికి రోడ్లపై నీరు నిల్వ ఉండడం ప్రజలు అందోళన చెందుతున్నారు. పట్టణంలోని సంజీవనగర్ గేట్, ఆత్మకూరు బస్టా ్టండ్, సలీంనగర్, మున్సిపల్ కార్యా లయం, పద్మావతీనగర్‌రోడ్డు, ఆర్టీసి బస్టాండ్, ఎన్‌జిఓ కాలనీ,నందమూరినగర్, గాంధీచౌక్, రైల్వే స్టేషన్, బొమ్మలసత్రం, మార్కెట్‌యార్డులో మోకాళ్ళ లోతు పైగా నీరు రోడ్లపై నిల్వ ఉండి వచ్చేపోయే ప్రయాణి కులు, వాహనదారులు, పాదాచారులు, మోటార్ సైకిల్ నిర్వాహకులు అనేక అష్టకష్టాలు పడుతున్నారు. పట్టణంలో విశాలమైన రోడ్లు ఉన్నాయి. అప్పటి ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయలు ఖర్చుచేసి సిసి రోడ్లతో రూపుదిద్దుకుంది. జనాభా పెరుగుదలతో మున్సిపల్ కార్యాలయం నుంచి మెయిన్‌రోడ్డు వరకు విశాలమైన తారురోడ్డుతో పద్మావతీనగర్ డివైడర్లు వేసి అందమైన మొక్కలు నాటి పట్టణానికి ఆందంగా పేరువచ్చింది. ఈనివాస ప్రాంతం కమర్షియల్‌గా మారిపోయి వ్యాపారాలు పెరిగిపోయాయి. అన్నిప్రాంతాలకు దగ్గరి దారికావడంతో విశేషం. కాల్వలు అక్రమించుకొని అక్రమ కట్టడాలు కట్టడంతో డ్రైనేజిలో నీరుపోక రోడ్లపై నీరు వరదలా ప్రవహిస్తుంది. గత అరునెలల క్రితం మున్సిపల్ అధికారులు గుంతలను పూడ్చేందుకు రూ.4లక్షలతో ప్యాచ్‌వర్కులు చేశారు. పనుల్లో నాణ్యత లేకపోవడంతో మూడునాళ్ళ ముచ్చటగా మారిపో యింది. నాటి నుంచి నేటివరకు పద్మావతీనగర్‌లో అడుగడుగునా గుంతలు పడి వర్షాకాలంలో ద్విచక్ర వాహనాలు కింద పడి కాళ్లుచేతులు విరగగొట్టుకున్న సంఘటనలున్నాయి. ఈదారిలో ప్రయాణించే ద్విచ క్రవాహనదారులు జాగ్రత్తలు పాటించకపోతే ప్రమాదాలకు గురికావాల్సి వసో ్తంది. సమస్యలపై కౌన్సిల్‌లో చర్చిస్తారనుకుంటే అధికార ప్రతిపక్ష వాగ్వి వాదాలతోనే కాలం వెల్లబుచ్చుకున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయం లో పలి ప్రాంతమంతా కార్లుమునిగిపోయేంత నీరు నిల్వ ఉండడం విశేషం. మున్సిపల్ కార్యాలయం బయట మూడు అడుగుల నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. సలీం నగర్, సజీవనగర్, ఆర్ ్టసి బస్టాండ్‌ల్లో నీరు రహదా రుల వెంట నిల్వ ఉండడం ప్రయాణికులు చాల ఇబ్బం దులు పడ్డారు. మున్సిపల్ అధికారులు, నాయకులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇద్దరు వివాహితుల.. ఆత్మహత్యా యత్నం

- ప్రియుడు మృతి
- చికిత్స పొందుతున్న ప్రియురాలు
- కేసు నమోదు చేసిన పోలీసులు



**మంత్రాలయం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** అడ్డదారులు ఎన్నో అనర్థాలకు దారితీస్తుంది.జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుంది.చివరికి ప్రాణం కూడా తీస్తుంది. కుటుంబ సభ్యులను ఆదరణ లేనివారుగా చేస్తుంది. పిల్లలు అనాథలుగా మారాలి ్స వస్తుంది. మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తెలిపిన వివరాల మేరకు ప్రకాశం జిల్లా,సింగరాయకొండ మండలం,ఉలవపాడు గ్రామానికి చెందిన మల్లెబోయిన వేణు(32)వివాహమైంది.. కొన్ని కారణాల వలన భార్య విడాకులు ఇచ్చింది. వీరిద్దరి దంపతలకు ఆదిత్య,శ్రావ్య అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. అదేవిధంగా ఇదే జిల్లాదర్శి పట్టణానికి చెందిన విష్ణుప్రియకు మరో వ్యక్తితో వివాహం అయ్యింది.వీరి దంపతలకు మహదీర్ అనే కుమారుడు ఉన్నాడు. అయితే వేణు,విష్ణుప్రియ ఇద్దరు ప్రేమించుకున్నారు. సెప్టెంబర్ 4న ఇద్దరు ఓ కారు లో ఎవరికి చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయారు.తన భార్య కనిపించడం లేదంటూ విష్ణుప్రియ భర్త దర్శి పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.విచారణ చేపట్టిన పోలీసులు విష్ణుప్రియ వేణుతో వెళ్ళిపోయినట్లు గుర్తించారు.పోలీసులు,కుటుంబ సభ్యులు వీరిద్దరికి ఫోన్ చేసి మీరు ఎక్కడున్నా సొంత ప్రాంతానికి రావాలి ్సందిగా ఒత్తిడి పెంచారు. తమ సొంత ప్రాంతానికి వెళితే తమను బ్రతక నివ్వరని,ఖచ్చితంగా ప్రాణాలు తీస్తారని గ్రహించి ఇరువురు ఆత్మహత్య చేసుకుందామనే నిర్ణయానికొచ్చారు. కారులో బుధవారం మంత్రాలయం చేరుకొని తాము వచ్చిన కారులోనే ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నారు.అనుకుందే తడువుగా నిద్రమాత్రలు, పౌడర్‌లో కలుపుకొని ఇరువురు సేవించారు.ఈ సంఘటనలో వేణు మృతి చెందగా విష్ణుప్రియ ఎమ్మిగ నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత ్స పొందుతోంది.మృతి చెందిన వేణు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంత్రాలయం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఖైదీ పరార్...

**కర్నూలు, అక్టోబర్, 6 ప్రభాతవార్త బ్యూరో :** కర్నూలు నాల్గువ పట్టణ పోలీస్ స్టేషన్లో ఇళ్ల దొంగతనలు చేసి ఒక నేరస్తుడుని క్రైమ్ పార్టీ పోలీసులు పటుకుని స్టేషన్లో ఉంచారు.అయితే స్టేషన్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా లేక పోవడంతో సదరు ఖైది పారిపోయాడు. వివరాలు ఇలా ఉన్నాయి.

2లో

# దేవరగట్టులో భక్తులదే పట్టు..!

**ఆలూరు/హొళగుంద, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మాలమల్లేశ్వర స్వాముల కళ్యాణోత్సవ ఊరేగింపులో దాదాపు 86మందికి గాయాలు కాగా వీరిలో హెబ్బటం మల్లప్ప, మల్లికార్జున, ముగమానుగుంది బాలప్పతో పాటు మరో నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం ఆదోని ఆసుపత్రికి తరలించారు. అనారోగ్యంతో కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా శిరుగుప్ప తాలుక మాటసుగూర్ గ్రామానికి చెందిన రవీంద్రరెడ్డి(17) మృతిచెందాడు. ఈ కర్రల సమరంలో రక్తపాతాన్ని తగ్గించేందుకు జిల్లా పోలీసులు, అధికార యంత్రాంగం చేసిన చర్యలు ఈ ఏడాది కూడ అనుకున్నంత ఫలితం ఇవ్వకపోగా అనాధిగా వస్తున్న ఆచారమే పైచేయిగా నిలిచింది. శ్రీ మాలమల్లేశ్వర స్వాముల జైత్రయాత్రలో కర్రలు మొగలాయి యుద్ధాన్ని తలపించింది. బుధవారం అర్ధరాత్రి ప్రారంభమైన మాలమల్లేశ్వర స్వామి జైత్రయాత్ర గురువారం తెల్లవారుజాము వరకు ఉత్కంఠభరితంగా సాగింది. ఉత్సవాలు నిర్వహించే నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామాలతో పాటు దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాలైన నిట్రవట్టి, బిలేహాలు, విరుపాపురం, ఎల్లార్తి, సులువాయి, అరికెర, అరికెర తాండ, లింగంపల్లి, హొళగుందతో పాటు 15గ్రామాలకు చెందిన భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. బన్ని ఉత్సవాలు తిలకించేందుకు ఆంధ్రా, కర్ణాటక మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుండి దాదాపు 2లక్షల నుండి 3లక్షలమందికిపైగా భక్తులు తరలివచ్చి ఈ ఉత్సవాలను తిలకించారు. ఈ కర్రల సమరంలో భారీగా మోహరించిన పోలీసులు రక్తపాతాన్ని తగ్గించేందుకు పెద్దఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవరగట్టు బన్ని ఉత్సవాల సందర్భంగా కలెక్టర్ కోటేశ్వర రావు, ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సిసి కెమెరాఫుటేజ్‌ను పర్యవేక్షించారు. కొద్దిసేపు భక్తుల కోలహలాన్ని తిలకించారు. భక్తులు మాత్రం భారీ వాహనాలతో మినహాయించి ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనం, ఆటోలు, ట్రాక్టర్ల ద్వార దేవరగట్టుకు చేరుకున్నారు. ఆదోని ఆర్డీఓ రామకృష్ణారెడ్డి, డిఎస్పీ వినోద్‌కుమార్‌ల పర్యవేక్షణలో దాదాపు 800నుండి 1000మంది దాక డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సివిల్ పోలీసులు, ప్రత్యేక బలగాలు, మహిళా పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. బన్ని ఉత్సవాల్లో అల్లర్లకు పాల్పడిన వారిని గుర్తించడానికి దాదాపు 130సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే దేవరగట్టు పరిసరాల్లో 144సెక్షన్ అమలు అయినప్పటికీ భక్తులు కర్రల సమరాన్ని యధేచ్ఛగా కొనసాగించారు. మాలమల్లేశ్వర స్వామి జైత్రయాత్ర ఊరేగింపు ముందు మాలమ్మ మల్లేశ్వరస్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించడానికి నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామస్తులు వర్షం వస్తున్నా బుధవారం రాత్రి 11గంటలకు డొల్లన బండ వద్దకు చేరుకున్నారు. వర్గవేశామ్యాలు, పాత కక్ష్యలు, వ్యక్తిగత మనస్పర్థలు వీడి మూడు గ్రామాలు కలిసికట్టుగా జరుపుకుందామని పాలబాస తీసుకున్నారు. అనంతరం మూడు గ్రామాలకు చెందిన పెద్దలు, ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, ఆర్డీఓ రామకృష్ణారెడ్డి, డిఎస్పీ వినోద్ కుమార్‌లు పసుపు(బండారు)ని ఇచ్చి కళ్యాణోత్సవానికి అనుమతి కోరారు. అధికారులు అనుమతి ఇవ్వడంతో మూడు గ్రామాల ప్రజలు కళ్యాణం నిర్వహించడానికి బయలుదేరారు.

**కళ్యాణోత్సవానికి ముందే చిందిన రక్తం :** శ్రీ మాలమల్లేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి ముందే మఠం పక్కన కొందరి భక్తుల మధ్య గొడవ జరిగింది. కర్రలతో పరస్పరం దాడి చేసుకోవడంతో ముగ్గురి తలలు పగిలిపోయాయి అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. మానవత్వం మరిచి రింగుకర్రలతో తలపై బాదుతున్నా వారిని నివారించేందుకు ఏ ఒక్కరు కూడ ముందుకు రావడానికి సాహసించలేదు. ఈ దృశ్యం చూపరుల ఒళ్లు గగురుపాటుకు గురిచేసింది. దాడి చేసి ముందుకెళ్లిన తర్వాత కొద్ది దూరంలో ఉన్న భక్తులు, పోలీసులు క్షతగాత్రులను హెల్త్ క్యాంప్‌కు తరలించారు.

**కొండలపై కన్నులపండువగా మాళమ్మ, మల్లేశ్వరుడి కళ్యాణోత్సవం :** డోలు, మేళాలతో ఇనుప తొడుగులు తొడిగిన కర్రలు, అగ్గి కాగడాలు, దివిటీలతో కొండపైకి చేరిన నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామస్తులు గిరిపై స్వామి వారి ఆలయంలో వేదమంత్రోచ్ఛరణలు, భక్తుల జయజయ ధ్వనుల మధ్య మాళమ్మ, మల్లేశ్వరుడికి నెరణికి పురోహితులు అత్యంత వైభవంగా కళ్యాణోత్సవం జరిపించారు. గాయపడిన భక్తులు బన్ని ఉత్సవాల్లో ఎక్కువ శాతం నాటుసారా, మద్యం సేవించిన వారే ఉన్నారు. మద్యం మత్తులో రింగుకర్రలు తగిలి గాయాలపాలై వారున్నారు. వారికి హెల్త్ క్యాంపులో ప్రథమ చికిత్స అందచేశారు. ఉత్సవమూర్తుల జైత్రయాత్రలో దట్టమైన అడవిలో సుమారు 7కి.మీల పరిధిలో ఉన్న ముళ్లబండ పాదాలగట్టు మీదుగా రాక్షసపడి గుడ్డు వద్దకు చేరుకున్నారు. భయంకరమైన వాతావరణంలో కంచ బీరవంశానికి చెందిన బసవరాజు అనే గొరవయ్య తన ఎడమకాలి పిక్కల నుండి దిగ్బంధం గుచ్చుకుని వచ్చిన రక్తాన్ని మణిమల్లాసురుగా పిలిచే రాక్షస గుడ్లకు సమర్పించారు. అక్కడ నుండి మాలమల్లేశ్వరుడి ఉత్సవమూర్తులను సమీవృక్షం వద్దకు తీసుకెళ్లారు. ఉత్సవంలో పాల్గొన్న భక్తులు కర్రలు, మిగిలిన ఆయుధాలు ఉంచి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సమీవృక్షం మీదుగా మాలమల్లేశ్వర ఉత్సవ మూర్తులతో ఎదురు బసవన్న గుడికి చేరుకున్నారు. అక్కడ ఆలయ పూజారి గిరిస్వామి భవిష్యవాణి(కాణికం) వినిపించారు. ఆలయ అర్చకులు గిరిస్వామి బసవన్నగుడిపైకి ఎక్కి డొర్రు గోపరాక్ అంటూ కన్నడ భాషలో భవిష్యవాణిని వినిపించారు. భవిష్యవాణిలో పార్వతిదేవి పరమేశ్వరుడితో ధ్యానం చేస్తుంది..ఈ ఏడాది వర్షాలు అధికంగా కురుస్తాయని..తూర్పు దిక్కు నుండి ఉత్తర దిక్కుకు పార్వతి దేవి సవారి చేస్తారని, పత్తి ధరలు రూ.6600లు పలుకుతుందని జొన్నలు క్వింటం రూ.4400లు అమ్ముడుతాయని 3-6, 6-3గా వ్యాపార వాణిజ్య ధరలు పూర్తిగా తగ్గి మళ్లీ పెరుగుతాయని కన్నడ భాషలో భవిష్యవాణి వినిపించారు. అనంతరం ఉత్సవమూర్తులు సింహాసనం కట్ట వద్దకు చేరడంతో బన్ని ఉత్సవాలు ముగిశాయి. అయితే గత 15రోజుల నుండి దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాల్లో దేవరగట్టు బన్ని ఉత్సవాలపై అన్ని గ్రామాల్లో అవగాహన కల్పించినా రింగుకర్రలు కరతాళధ్వనులు చేశాయి.

## క్రీడాకారులకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

– విజేతలకు బహుమతుల ప్రదానం

**కౌతాళం, అక్టోబర్06, ప్రభాతవార్త ;** మండలంలోని వల్లూరు గ్రామంలో విజయదశమి సందర్భంగా (దసరా) క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంటుకు ముఖ్య అతిథిగా టీడీపీ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివప్పగౌడ్ హాజరయ్యారు. క్రీడాకారులు అడివప్పగౌడ్‌కు ఘన స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. ముందుగా అడివప్పగౌడ్ చేతుల మీదుగా క్రికెట్ టోర్నమెంటు ప్రారంభించడమే కాకుండా క్రీడాకారులతో మొదట బ్యాటింగ్ చేసి అక్కడున్న క్రీడాకారులకు ఆశ్చర్యానికి గురి చేశారు. అనంతరం టీడీపీ రైతుసంఘం ప్రధాన కార్యదర్శి అడివప్పగౌడ్ మాట్లాడుతూ క్రీడాకారులకు మా వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. అనంతరం అడివప్పగౌడ్ మొదటి బహుమతి రూ.5 వేలు ఆర్థిక సాయానిన క్రీడాకారులకు తన చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

– రూ.12860 నగదు స్వాధీనం



**కొలిమిగుండ్ల, అక్టోబరు 6, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామ సమీపంలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి 9మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. బెలుం సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడిచేసి 9మంది పేకాటరాయుళ్లతో పాటు, రూ.12860 నగదును కూడా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పేకాట, మట్కా తదితర వాటిపై కఠినచర్యలు చేపడతామని ఎస్ఐ హెచ్చరించారు.

## మూడు రాజధానులు ముద్దు... ఒకటి వద్దే వద్దు

**కౌతాళం, అక్టోబర్06, ప్రభాతవార్త ;** ఆంధ్ర రాష్ట్రం బాగుండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని రాష్ట్ర సీఎం మూడు రాజధానుల ఆలోచన బాగుందని వైఎస్సార్సీపీ నాయకులు దేశాయ్‌క్రిష్ణ, వైసీపీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైకాపా ఆదేశాల మేరకు మాజీ సీఎం టీడీపీ అధినేత చంద్రబాబు మనస్సు మార్చాలని వైకాపా ఆధ్వర్యంలో కౌతాళం, ఆయా దేవాలయాల్లో నాయకులు, కార్యకర్తలు దేవునికి పూజలు చేశారు. ఓ దేవడా మాజీ సీఎం చంద్రబాబునాయుడికి అమరావతిలో వేల కోట్ల రూపాయాలు రియల్ ఎస్టేట్ దందా వ్యాపారం కొనసాగుతుందన్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని చెప్పారు. రాష్ట్ర ఆర్థికంగా వెనకబడి ఉన్నందున మూడు రాజధానులు ఉండే గానీ అభివృద్ధి జరగదన్నారు. మూడు రాజధానులు మాజీ సీఎం ఒప్పుకోవడం లేదని, ఆయన బుద్ధిని మార్చమని దేవుడిని ప్రార్థించినట్లు చెప్పారు. సీఎం జగన్ ఏది చేసినా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమేనన్న విషయాన్ని మాజీ సీఎం బాబు గుర్తించాలన్నారు. రైతుల ముసుగులో చంద్రబాబు మళ్లీ కొత్త నాటకం ప్రారంభించడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా బుద్ధి మార్చుకొని మూడు రాజధానులకు మద్దతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అవతారం, మాజీ ఉప సర్పంచ్ ఉమాపతి, సత్తెప్పస్వామి, వడ్డే రాము (జెడ్పీటీసీ చైర్మన్), సయ్యద్‌బాషా, వెంకటరామరాజు, రాజ మధు, భీమేష్, కబ్బరి ఈరన్న, పూజారి లింగన్న, వడ్డే ఉసేని, పింజరి బాబు, డి.రామక్రిష్ణ, సుమన్, వీరేష్, జగదీష్, బాషా, సూగూరప్ప, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 40శాతం సబ్సీడీతో పప్పుశనగ విత్తనాలు పంపిణీ చేయాలి

**ఆలూరు రూరల్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** రైతులకు ప్రభుత్వం అందించే పప్పుశనగ విత్తనాలను రైతులకు మార్కెట్ ధర కంటే 40శాతం సబ్సీడీతో సరఫరా చేయాలని తెలుగు రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత ఏడాది అధిక వర్షాలకు శనగ పంట తీవ్రంగా నష్టం వాటిల్లిందని రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని పప్పుశనగ విత్తనాలను రైతులకు 40శాతం సబ్సీడీతో అందించాలన్నారు.

## ప్రశ్నించే వారిగా తీర్చిదిద్దుతాం



**ఆదోనిలీగల్, అక్టోబర్06, ప్రభాతవార్త ;** పేద వర్గాల సంక్షేమం కోసం ఊరూరా పర్యటించి రాజ్యాంగంలో పొందుపరిచిన అవకాశాలను వారికి వివరిస్తామని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యవేదిక కన్వీనర్ నాగరాజు, కో-కన్వీనర్, అడ్వకేట్ చంద్రయ్య తెలిపారు. బుధవారం ఆదోనిలో రెవిన్యూభవన్‌లో ఐక్యవేదిక ఉద్దేశాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 యేళ్లు గడిచినా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం రాజ్యాంగంలో బాబాసాహెబ్ అంబేడ్కర్ ఎన్నో అవకాశాలు కల్పించిన బడుగుల చెంతకు చేరకుండా అగ్రవర్ణాలు కుట్ర పన్నుతున్నారన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీలు దళితులు, బడుగు, బలహీనవర్గాలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారన్నారు. అధికారంలో వారిని భాగస్వామ్యం చేయడంలో విఫలంచెందా యన్నారు. ఇప్పటికైనా పాలకులు మభ్యపెట్టడం మానుకుని చిత్తశుద్ధితో అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. త్వరలోనే మండల గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి ఐక్యవేదికను బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.

## అదికారుల సలహాలు పాటించండి

– ఏడిఏ మహమ్మద్‌ఖాద్రి



**మంత్రాలయం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా మండలంలో కురుస్తున్న వర్షాలకు మిరప పంట సాగుచేసిన రైతులు పంటను రక్షించుకోవాలంటే మండల వ్యవసాయశాఖ అధికారులు తెలియజేసే సలహాలు తప్పకుండా పాటించాలని ఏడిఏ మహమ్మద్ ఖాద్రి అన్నారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ముందుగా పొలంలో నిలిచిన వర్షపు నీటిని తొలగించాలి. పంట నీటి ముంపునకు గురైనప్పుడు వేరుకుళ్ళు మరియు వడలు తెగులు ఆశించే ప్రమాదం ఉందన్నారు. ఈ తెగులు నివారణకు 10 గ్రా.చొప్పున ట్రైకోడర్మా, సూడోమోనస్ లేదా 3 గ్రా.కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటర్ నీటికి కలుపుకొని మొక్కల మొదళ్ళు బాగా తడిచేలాగా పోసుకోవాలి. దీనితో పాటుగా 5 గ్రా.19:19:19ను లీటర్ నీటికి కలుపుకొని 4-5 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. వర్షం ఆగిన తరువాత ఎకరాకు 30 కిలోల యూరియా మరియు 15 కిలోల పొటాష్ ఎరువులను వేసుకోవాలన్నారు. కాయకుళ్ళు తెగులు నివారణకు 200 మి.లీ అజాక్సిస్ట్రోబిన్ లేదా 100 మి.లీ డైఫెన్ కొనజోల్ లేదా 600 గ్రా.పైరక్లోస్ట్రోబిన్, మెటిరం లేదా 200 మి.లీ ప్రోపికొనజోల్ లేదా 500 గ్రా.కాపర్ హైడ్రాక్సైడ్ లేదా 160 గ్రా.ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్, టెబ్యుకొనజోల్ లేదా 200 మి.లీ టెబ్యుకొనజోల్ 250 ఇ.సి మందును ఒకఎకరాకు కలుపుకొని పిచికారి చేయాలని సూచించారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్



**కౌతాళం, అక్టోబర్06, ప్రభాతవార్త ;** మండలంలోని ఉప్పరమాల్ గ్రామానికి అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఉప్పరహాల్ గ్రామానికి చెందిన ఈరన్న, బుడ్డి, రంగన్న, గౌరప్పలను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి గురువారం తెలిపారు. గురువారం ఉదయం ఒంటి గంట సమయంలో కర్ణాటక రాష్ట్ర నాగరహాల్ నుంచి మండలంలోని ఉప్పరహాల్‌కు కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా సమ్మర్‌స్టోరేజీ వద్ద పట్టుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద ఉన్న ఏడు బాక్సులు, మూడు మోటార్ బైకులు సీజ్ చేసి కేసు నమోదు చేసుకుని రిమాండ్‌కి పంపించడం జరిగిందన్నారు. ఎవరైనా గ్రామాల్లో అక్రమ మద్యంఅమ్మినా, సరఫరా చేసినా జైలుకు తరలిస్తామని హెచ్చరించారు.

## 11న వాహనాలకు వేలం

**ఆదోనిటౌన్, అక్టోబర్06, ప్రభాతవార్త ;** ఆదోని సెబ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 81 వాహనాలను ఈనెల 11వ తేదీన నంద్యాల ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ వారి ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు సెబ్ ఇన్‌స్పెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాటల్లో పాల్గొనే వారు సెబ్‌స్టేషన్ నందు నిర్ణయించిన దారావత్తు మొత్తం అదేరోజు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల్లోపు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇతరులకు వేలం పాటలో పాల్గొనే అవకాశం ఉండదన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక సెబ్ పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలన్నారు.

## తిరుమల మిల్క్‌డైరీలో చోరీ

**ఆదోని రూరల్, అక్టోబరు 6, ప్రభాతవార్త :**

పట్టణ శివారులోని ఆస్పరి రోడ్డు వైపు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం పక్కన ఉన్న వైపిఆర్ కాలనీలోని తిరుమల మిల్క్ డైరీ కార్యాలయంలో బుధవారం రాత్రి దొంగతనం జరిగింది. వివరాల మేరకు మిల్క్ డైరీ కార్యాలయంలోని తలుపులను పగలగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలో ఉన్న నగదును దొంగలించికెళ్లినట్లు చంద్రశేఖర్ తెలిపారు. రెండురోజుల కలెక్షన్ మొత్తం రూ.25,85,127లు దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. తాలుక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు.

## ప్రవక్త మహమ్మద్ జీవిత చరిత్రపై ప్రవచనాలు

**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

ఈనెల 12న నంద్యాల పట్టణంలో ఆర్‌కె ఫంక్షన్ హాల్ నందు జగత్ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఇమాముల సంఘం నాయకులు హాఫీజ్, అంజద్‌బాష సద్దిఖీ, హాఫీజ ఇంతియాజ్ అహమ్మద్, హాఫీజ్ అబ్దుల్ రజాక్, మన్సూర్, ఖాజ, రియాజ్, సల్మాన్‌లు పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు వారి జీవిత చరిత్ర గురించి బహిరంగ అధ్యాత్మిక సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్య అతిధులుగా బీహార్‌కు చెందిన మౌలాన అబ్దుల్లా సలీం, బెంగుళూరుకు చెందిన ముఫ్తి మహమ్మద్, నెల్లూరుకు చెందిన ముఫ్తి అబ్దుల్ వహబ్ పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఈఅధ్యాత్మిక కార్యక్రమానికి ముస్లీం లు అందరు అధిక సంఖ్యలో హాజరుకాలని వారు కోరారు.

## ఖైదీ పరార్..




(మొదటి పేజీ తరువాయి)

కర్నూలు ఈ మధ్య కాలంలో తాళం వేసిన ఇల్లలో దొంగతనలు బాగాజరుగుతున్నాయి. ఇదంత ఇతర ప్రాంతాలకు చెందిన ముఠాల పనే అంచానా ఆమురకు కర్నూలు నగర పోలీసులు సదరు ముఠాకోసం గాలిస్తున్నారు. ఎట్టకేలకు గురువారం అముఠాలోని ఒక వ్యక్తిని క్రైమ్ పార్టీ పోలీసులు నాల్గోవ పట్టణ పోలీస్ స్టేషన్‌కి పట్టుకోచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. సాదనంగా బయట నుండి ముద్దలనుగాని అనుమనితుల్ని గాని ఇతర సాక్షలనుగాని స్టేషన్లో తీసుకువస్తే అక్కడ రైటర్‌కు ఇంచార్జి ఎస్సై ఎఎస్సై కి రిపోర్ట్ చేయడంతో పాటు స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు సమాచారం ఇస్తారు. దీంతో క్రైమ్ పార్టీ పోలీసుల పని పూర్తి. అప్పటి నుండి స్టేషన్లో ఖైదీలను సెంట్రీ మొదలు ప్రత్యేకంగా ఖైదీల భద్రతకు కేటాయించిన సిబ్బంది తదితరులు అక్కడికి వచ్చిన ఖైదీలను చూసుకోవాలి. కానీ ఇక్కడ పండుగ బీజిలో ఎవరి హడవిడిలో వారుఉంటు ఖైదీల గురించి పట్టించుకోలేదు. ఈ అదునుగా చూసుకోని క్రైమ్ పార్టీ పోలీసులు తెచ్చిన దొంగ చిన్నగా అక్కడి నుండి తప్పించుకొని పారిపోయాడు. స్టేషన్‌కు అప్పగించిన ఖైదీ పారిపోవడంతో స్టేషన్లో ఉన్న ప్రతి సిబ్బంది బాధ్యత ఉంటుంది. అయితే ఇక్కడ ఈ విషయంలో వినిపిస్తున్నా విమర్శ ఏమిటంటే పండుగ హడవిడి చిన్న చితక గోడవలు స్టేషన్ కు రావడంతో వాటి పంచాయితీలు తేంపడంలోనే పోలీసులు బీజి అయ్యారని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ విషయం పై ఎస్సై వివరణ స్టేషన్ నుండి ఒక వ్యక్తి తమకు చెప్పకుండా అనుమానితుడు వెళ్ళిన్నట్లు తెలిపారు. అయితే అతని పై ఎలాంటి కేసులు లేవని కేవలం అభియోగాలు అనుమాణాలు మాత్రమే ఉన్నాయన్నారు. అతనిని విచారణ నిమిత్తం స్టేషన్ పిలిపించినట్లు తెలిపారు.

## భువనగాయత్రిదేవి ఆలయంలో పూర్ణాహుతి హోమం

**వెల్దుర్తి, అక్టోబర్6, ప్రభాతవార్త :** స్థానిక జాతీయరహదారి ప్రక్కన కర్నూలు రోడ్‌లో వెలసిన శ్రీ భువనగాయత్రి మాత ఆలయంలో గురువారం పూర్ణాహుతి హోమం అర్చకులు బాలక్రిష్ణస్వామి అర్చకత్వమున నిర్వహించారు. నవరాత్రులు సైతం ఈ ఆలయంలో జరిగాయి. నిత్యం ఓ రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ హోమానికి పారిశ్రామికవేత్త తిరివీధి సాయిప్రసాద్ దంపతులు, ఆధ్యాత్మికవేత్త వి.యం.హరిసింహానాయుడుతో పాటు భక్తులు హాజరయ్యారు. సాయిప్రసాద్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సకల జనులు సుఖసంతోషాలతో, ఆయుఆరోగ్యాలతో జీవనం సాగించాలని కోరుతూ ఈ హోమం జరిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**-రేణుక ఎల్లమ్మ ఆలయంలో సంగీత కచేరి :**

ప్రతి ఏడాది దసరా పండుగ సందర్భంగా రేణుక ఎల్లమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న సంగీత కచేరి ఈ ఏడాది సైతం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన దామోదరం సిస్టర్స్ దామోదరం సీతామహాలక్ష్మీ, చిన్నచెన్నమ్మలు రేణుక ఎల్లమ్మ, విష్ణుమూర్తి, శివునిపైన కీర్తనలు పాడారు. పూజారి గోట్ల గరుస్వామి ఆధ్వర్యంలో సంగీత కచేరి జరిగింది. తబల నాగేంద్ర, కీబోర్డు బాలస్వామి కర్నూలు సహాకారం అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు వంశీసోమ్‌చంద్, వైష్ణవి సోమ్‌చంద్, శివుడు, ఎల్లమద్దయ్య, ఎల్లస్వామి, రేణుకమ్మ, లలితమ్మ, చిన్నరేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా వేడుకలు

**వెల్దుర్తి, అక్టోబర్6, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం దసరా పండుగ వేడుకలను ప్రజలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక అమ్మవారిశాలలో వెలసిన శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారికి దసరా సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు ఆధ్వర్యంలో శరన్నవరాత్రులు నిర్వహించారు. విజయదశమి(దసరా)కు అర్చన సేవాభక్తులుగా ఒంగోలు సాయిప్రసాద్, నగరూరు నగేష్ కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారికి పూజలు చేశారు. అదేవిధంగా గురువారం ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో వసంతోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ఆర్యవైశ్యులు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ట్రాలీ ఆటోలో ఊరేగింపుగా గ్రామపురవీధుల్లో తిరుగుతూ అమ్మవారిశాలకు చేరుకున్నారు. భక్తులకు విందును దాత తిరివీధి లక్ష్మణస్వామి ఏర్పాటుచేశారు. అర్చకులు వై.విశ్వనాథశర్మ అర్చకత్వమున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా బ్రహ్మగుండంలో, రేణుక ఎల్లమ్మ, రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారికి నవరాత్రుల సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తిరివీధి నారాయణశెట్టి, తిరివీధి వెంకటరమేష్, సముద్రాల వెంకటేశ్వర్లు, అత్తులూరి సుబ్రహ్మణ్యం, సముద్రాల సురేష్‌బాబు, అత్తులూరి సుధాకర్, ఆర్యవైశ్యసంఘం ట్రెజరర్ ఒంగోలు సాయి, అమ్మవారిశాల శీను, దసరా మహోత్సవ కమిటీ సభ్యులు పి.శ్రీకాంత్, ఏ.కళ్యాణ్, ఎ.కిరణ్, ఐడియా శివ, కల్లమడి రాజు(సుగుణాకర్), డాక్టర్.సునీల్‌కుమార్, గోల్డ్ శేషు, చాటకొండ ప్రసాద్, ఓ.శ్రీధర్, యన్.సంపత్, యస్.శరత్, సి.మారుతి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం

**బనగానపల్లె, అక్టోబర్6, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలను శుక్రవారం నుండి మొదలుకానున్నట్లు ఎంపిడివో శివరామయ్య మరియు వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డిలు తెలిపారు. 7వ తేది ఉదయం మరియు సాయంకాలం రామకృష్ణాపురం, 8వ తేది ఉదయం దేవనగర్ కాలనీ, గోవిందిన్నె గ్రామాలు, సాయంకాలం రామకృష్ణాపురం గ్రామం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే 9,10,11వ తేదిల్లో ఇల్లూరుకొత్తపేట, గులాంనబీపే, కాపులపల్లె, మిట్టపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలపారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ముగిసిన దసరా ఉత్సవాలు

**బనగానపల్లెరూరల్, అక్టోబర్6, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రులు వైభవపేతంగా నిర్వహించారు. ఆలయ ఈవో వి.ఎల్.ఎన్.రామానుజన్ ఆధ్వర్యంలో అర్చకులు మరియు సిబ్బంది పది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. మూలవీరాట్ అయిన శ్రీ చౌడేశ్వరిదేవికి పది రోజులపాటు విశేష అలంకరణలు నిర్వహించారు. అలాగే అమ్మవారి ఉత్సవమూర్తి రోజుకొక అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. విజయదశమి రోజైన బుధవారం అమ్మవారికి నిజరూపమైన శ్రీ చౌడేశ్వరిదేవి అలంకరణ నిర్వహించి భక్తుల దర్శనం కోసం మండపంలో నిలిపారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంకాలం సమీ పూజ అనంతరం అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. దసరా నవరాత్రి ఉత్సవాలలో దుర్గాష్టమి రోజున శ్రీ చండీహోమ కార్యక్రమం, ఇతర పారాయణ కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పది రోజులపాటు అమ్మవారి ఆలయం వద్ద ఉత్సవ సంబరాలు అంబరాన్నంటే విధంగా నిర్వహించారు.

## ఘనంగా దసరా వేడుకలు

**బండిఆత్మకూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో శరన్నవరాత్రులు ముగించుకొని దసరా పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని ప్రధాన దేవాలయాలు ప్రముఖ శైవక్షేత్రం ఓంకారం, కృష్ణనంది, శివనంది దేవాలయాల్లో అమ్మవార్లను పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రముఖ శైవక్షేత్రమైన ఓంకారంలో అమ్మవారు నిజరూప అలంకరణలో గంగ ఉమా మహేశ్వరీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అన్నిగ్రామాల్లో ప్రజలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవాలు నిర్వహించి జమ్మిచెట్టును దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

## భలా గుడెకల్ యువకులు భలా

**ఎమ్మిగనూరు అక్టోబర్ 06 ప్రభాతవార్త:** భలా గుడెకల్ యువకులు భలా దసరా అంటే గుడెకల్ యువకులు చేస్తున్న విన్యాసాలు తప్పకుండా చూడాలి అంతే అని ప్రతి ఒక్కరు చేపుకోనే మాటా అది ఎంతో ప్రత్యేకం ఎమ్మిగనూరు మండల పరిధిలోని గుడెకల్ గ్రామంలో ఎంతో ప్రత్యేకంగా చేపుకోనే పండుగా అంటే దసరా ఉత్సవం పండుగా యువకులు వారు సంవత్సరం నుండి నేర్చుకున్న విద్యను వారు చేసి చూపిస్తారు. ముఖ్యంగా వీపుకు ఇనుప కడ్డిలతో గుచ్చుకోని గ్యాస్‌లను పైకి లేపడం, ట్యూబ్‌లైట్‌లను వీపుకు కోటుకోవడం, ద్వీచక్ర వాహనంతో పైకి లేపడం, డ్రమ్ములపై నిప్పులను అంటిచికోని వాటిపై ఎగరడం ఇలా ఎన్నో విన్యాసాలు చేస్తారు. ఈ విన్యాసాలు వర్షం పడుతున్న వాటిని వదిలి పెట్టుకుండా చేశారు. ఈవిన్యాసాలు చూడడానికి చూట్టు ప్రక్కల ప్రాంతాల నుండి వర్షం లేక్క చేయకుండా అధిక సంఖ్యలో పాల్గోని తిలకించారు, కందనాతి గ్రామంలో శ్రీ లక్ష్మిచేన్నకేశవ స్వామి ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా దేవాలయం నుండి ఉత్సవ పల్లికి దాదాపు 25 అందుగల పైకి ఉన్న పల్లకిని కోండపై నుండి కిందికి మోసుకోని గ్రామ చివరి వరకు తీసుకోని వెళ్లి అక్కడి నుండి కోండపైకి మోసుకోని వెళ్లడం జరిగింది .పల్లకిని మోయడానికి చూట్టు ప్రక్కల గ్రామల యువకులు నెల రోజుల నుండి దీక్షలో ఉండి ఈకార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గోన్నడం విశేషం పాల్గోన్నంటారు.

## స్వచ్ఛ నంద్యాల కోసం అపరిశుభ్రతను తొలగిస్తున్న అధికారులు

**నంద్యాల విద్య, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** దసరా మహోత్సవాల ముగింపు వల్ల నంద్యాల పట్టణంలో ఏర్పడిన అపరిశుభ్రతను తొలగించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం జోరుగా వర్షాలు కురుస్తున్నప్పటికి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మన నంద్యాల-మన ఊరు - మన గుడి - మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా అధికారులు పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ప్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, సచివాలయసిబ్బంది పట్టణ పరిశుభ్రత కోసం నడుంబించారు. పట్టణంలోని కొన్ని వీధులను శుభ్రం చేశారు. ప్రజల భాగస్వామ్యంతో వీధులన్నింటిని శుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. పట్టణంలో అతిపెద్ద వర్షం కురియడంతో రోడ్లన్ని జలమయం అయ్యాయి. కాల్వల్లో పూడిక పేరుకుపోయి నీరంతా రోడ్లమీదకు ప్రవహించడంతో యుద్ధప్రాతిపదికన అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కాల్వల్లో ఉన్న డ్రైనేజిని తీసేందుకు పారిశుద్ధ్య కార్మికులను ప్రత్యేకంగా వినియోగించుకున్నారు. సంజీవనగర్, సలీంనగర్, మున్సిపల్ కార్యాలయం ఎదురుగా, పద్మావతీనగర్ ప్రాంతాల్లో నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో డ్రైనేజిలను శుభ్రం చేయించారు.

## జగనన్న స్వచ్ఛ సంకల్పం పకడ్బందిగా నిర్వహించాలి

– చెత్త సంపద తయారీ కేంద్రాలపై దృష్టిపెట్టండి

– రాష్ట్ర పిఆర్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి



**నంద్యాల విద్య, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్దేశించిన పనుల్లో పురోగతి సాధించే దిశగా అయా శాఖలు లక్ష్యాలను పూర్తిచేయాలని రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది తెలిపారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి విడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్లతో చర్చించారు. కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్, పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇలు రాంమోహన్, మనోహార్, డిపిఓ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గోపాలకృష్ణ ద్వివేది మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత భవననిర్మాణ నిర్మాణలు నిర్ధేశించిన గడువులోగ పూర్తిచేయాలని, చెత్త సంపద తయారీ కేంద్రాలు మంజూరైనవి ఎన్ని, పూర్తిచేసినవి ఎన్ని అడిగి తెలుసుకున్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం ద్వారా అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పక్కగా జరగాలన్నారు. గ్రామీణ ఉపాధిహామి పథకం ఎన్ఆర్ఇజిఎస్ పనుల్లో చేపడుతున్న సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్ఆర్ హెల్త్‌కేంద్రాలు, బల్క్‌మిల్క్ కూలింగ్‌యూనిట్స్ తదితర అంశాలపై ప్రగతిని కనబరచాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు కార్యక్రమాలు పకడ్బందిగా నిర్వహించాలని అధికారులను అదేశించారు. ప్రభుత్వం చేపట్టిన గ్రామవార్డు సచివాలయాలు, అర్‌బికెలు, హెల్త్‌క్లినిక్‌లు డిజిటల్ లైబ్రరీలు, భవన నిర్మాణాలు నిర్ధేశించిన గడువులోగ పూర్తిచేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ అదేశించారు.

## ఉద్యోగుల, ఉపాధ్యాయుల బిల్లులన్నీ రద్దు

– 7వ తేది నుంచి 9 సిఎఫ్ఎంఎస్ఐ నిలుపుదల

**నంద్యాల విద్య, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలోని అన్ని ట్రెజరీ కార్యాలయాల్లో మార్పులు చేర్పులు జరిగిన కారణంగా వీటి పున:నిర్మాణం చేపట్టడంతో సిఎఫ్ఎంఎస్ వెబ్‌సైట్‌లో అన్నిశాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయుల వివరాలు మ్యాపింగ్ చేయడం కోసం వెబ్‌సైట్ నిలుపుదల చేయడమైందని రాష్ట్ర ట్రెజరీ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఈఉత్తర్వల మేరకు సిఎఫ్ఎంఎస్ వెబ్‌సైట్ ఈనెల 7 అర్ధరాత్రి నుంచి 9వ తేది అర్ధరాత్రి వరకు పనిచేయదని తెలిపారు. 7వ తేది సాయంత్రం నాటికి డిడిఓ స్థాయి, ట్రెజరీస్థాయిలో ఎలాంటి బిల్లులు పెండింగ్‌లో ఉండకూడదు, అంటే అమోదించబడినవి, రద్దుచేయబడినవి బిల్లులన్ని అని స్థాయిలో ఏమి ఉండకూడదు. సప్లమెంటరీ బిల్లులు ఈనెల 10 తరువాత జనరేట్ కాబడతాయి. డిడిఓ ఖాతాలకు జమచేయబడిన జిఎస్టీ మొత్తాలు పెనాల్టీ చార్జీలను నివారించడానికి 7వ తేదిలోపు సీపిన్ సృష్టించడం ద్వారా సిటిఓకు సర్దుబాటు చేయబడతాయి. 10న రాష్ట్రంలోని అన్ని ట్రెజరీ కార్యాలయాలు అన్నిస్థాయిల్లో కొత్తస్థాయిలో పనిచేస్తాయి. సబ్‌ట్రెజరీ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న అన్ని పెన్షన్ బిల్లులు రేపు సాయంత్రంలోగ క్లియర్ చేయబడాలి. తప్పుగా ఉంటే రద్దుచేయాలి. ట్రెజరీబిల్లులో ఏమాత్రం ఏఒక్క బిల్లు నిల్వ ఉండకూడదు. అన్ని ఏసి బిసి బిల్లులు ఈనెల 15తేది లోపల పరిస్కరించబడతాయని ఏవరైనా డిపాల్టరైతే ట్రెజరీ అధికారులపై చార్జిమెమోలు జారీచేయబడతాయని ఆఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ట్రెజరీ అధికారులు సబ్‌ట్రెజరీ అధికారులు ఈపరిస్థితిపై అవగాహన కల్పించుకోవాలని తెలిపారు.

## మూడు రాజధానులకు మద్దతుగా.. వైకాపా నాయకుల ప్రత్యేక పూజలు

**జూపాడుబంగ్లా , అక్టోబర్ 6 ప్రభాతవార్త :** ఓ వైపు అమరావతి రైతుల మహాపాదయాత్ర ప్రంభజనంలా సాగుతుంటే...మరోవైపు మూడు రాజధానులకు మద్ధతుగా అధికార పార్టీ నేతలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అభివృద్ధి వికేంద్రికరణ జరగాలంటూ. టెంకాయాలు కొట్టారు. పరిపాలన వికేంద్రికరణతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమంటూ వైకాపా నేతలు అంటున్నారు. ఎమ్మేల్యే ఆర్థర్ ఆదేశాల మేరకు పోతులపాడు గ్రామంలో వైకాపా నాయకులు పల్లె శివానందరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ కాశీవిశ్వనాథస్వామి దేవాలయంలో బుదవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె నిర్మలమ్మ, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాసన మండలి ఎన్నికల్లో విజయఢంకా మోగిద్దాం

**కర్నూలు మున్సిపాలిటి, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** త్వరలో జరిగే పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీని భారీమెజార్టీతో గెలిపించి విజయఢంకా మోగిద్దామని శాసనమండలి ఎన్నికల ఉమ్మడి కర్నూలు జిల్లా పరిశీలకులు, కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, జరదొడ్డి సుధాకర్‌లతో కలిసి మేయర్ విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో ఓటు వేసేందుకు అర్హత ఉన్న పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటును తప్పకుండా నమోదుచేసుకోవాలని పిలుపునిచ్చారు.టిడిపి అధికారంలో ఉన్నప్పుడు జరిగిన ఇవే ఎన్నికల్లో పట్టభ ద్రులు చంద్రబాబుకు బాగా బుద్దిచెప్పారని అనాడు పట్టభద్రులు నయవంచనక గురయ్యారనే టిడిపిని ఓడించారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అన్నివర్గాలను, ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా రాయలసీమలో కర్నూలును న్యాయరాజధానిగా ప్రకటించారని త్వరా రాయలసీమ యువతకు ఉపాధి కల్పించాలనే ముఖ్యమంత్రి లక్ష్యానికి టిడిపి అడ్డుపడుతుందన్నారు. పట్టభద్రులు దీన్ని దృష్టిలో ఉంచుకొని టిడిపిని ఘోరంగా ఓడించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేలు కాటసాని, సుధాకర్‌లు మాట్లాడుతూ రాయలసీమ మీద ప్రత్యేక ప్రేమకు కృతజ్ఞతగా శాసన మండలి ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ తరుపున పోటీచేస్తున్న పట్టభద్రుల అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి ఎం వి రామచంద్రారెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపిద్దామన్నారు. చంద్రబాబుకు యువతకు ఉపాధి కల్పిస్తున్నా, ఉపాధ్యాయులను ఎదిగేందుకు చర్యలు


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు కాటసాని, సుధాకర్, మేయర్

తీసుకుంటున్నా వారిని తప్పుదోవ పట్టిస్తు కోర్టుల ద్వారా అన్నింటిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షులు సిపి సత్యనారాయణమ్మ,జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్‌రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుబాష్ చంద్రబోష్, వైసీపీ యువజన విభాగం రాష్ట్రప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి విగ్రహాలు నిమజ్జనం

**ఎమ్మిగనూరు క్రైం. అక్టోబర్ 06 ప్రభాతవార్త:** పట్టణంలో దసరా ఉత్సవాలలో భాగంగా అమ్మవారి విగ్రహాలను గురువారం ఎల్ఎల్‌సి కాలువలో నిమజ్జనం చేశారు. నవరాత్రులు సదర్భంగా 9రోజులు నుండి వివిద రూపాలలో అమ్మవారి విగ్రహాలును ఏర్పటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు కావడంతో పట్టణంలో ప్రత్యేక పూర విదులలో డప్పులతో,బాణా సంచాలతో శ్రీదేవి నినాదాలతో ఎమ్మిగనూరు మారుమోగింది.శోభాయాత్రలు అట్టహసంగా సాగాయి. యువతీ, యువకులు, చిన్నా పెద్దా తేడా లేకుండా ఆడిపాడి సందడి చేశారు. డ్యాన్స్‌లు చేస్తూ..రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగులో అమ్మవారి నిమజ్జనానికి తరలివెళ్లారు. ఉత్సవశోభతో జనం పులికించిపోయింది. గత ఏడాది కంటే ఈసారి ప్రజల్లో ఉత్సాహం రెట్టింపయిందని చెప్పవచ్చు. మండపాల వద్ద సాంప్రాదయ దుస్తుల అలంకరణలో యువతీ, యువకులు సందడి చేశారు. మంగళవాయిద్యాలతో అమ్మవారికి ఘనంగా వీడ్కోలు పలికారు. మహిళల కోలాటాలు, యువత కేరింతల నడుమ ఘణంగా వీడ్కోలు పలికి ఎల్లెల్సీ కాలువ నందు విగ్రహలను నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాతంగా ఉత్సవాలు జరుపుకోన్నారు. పక్కా ప్రణాళికతో ముందుకు సాగడంతో ప్రశాంతంగా నిమజ్జనాలు సాగాయి. అంతేకాకుండా రహదారులపై ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆదోని డిఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఉంచినట్లు పట్టణ సిఐ మధుసుధన్ రావు, రూరల్ సిఐ మంజునాథ్‌లు తెలిపారు. అంతేకాకుండా పోలీసు శాఖతో పాటు, మునిసిపాలిటీ, రెవిన్యూ, విద్యుత్, అగ్నిమాపక శాఖలతో సమన్వయంతో బ్యారికేడింగ్, క్రేన్లు, ఈతగాళ్లను, లైటింగ్ ఏర్పాటు చేసి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ కృష్ణ, తహశీల్దార్ జయన్న తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనేదే సిఎం కోరిక

– వైసిపి సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి

**తుగ్గలి,అక్టోబరు 6,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలని చూస్తున్నారని సిఎం జగన్ ఆలోచనలకు అనుగుణంగా మూడు రాజధానుల ఏర్పాటు సంకల్పానికి దేవుడి ఆశీర్వాదం తోడవ్వాలని తుగ్గలి వైసిపి సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి,యువ నాయకుడు మోహన్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి,జడ్‌పిటిసి పులికొండ నాయక్‌లు పేర్కొన్నారు. బుధవారం విజయాలకు నెలవైన విజయదశమి పురస్కరించుకుని ఒక ప్రాంతం అభివృద్దిని మాత్రమే కోరుకునే వారి మనసులు మార్చాలని మండలంలోని జొన్నగిరి,జి ఎర్రగుడి,రాంపురం,పెండేకల్,పగిడిరాయి గ్రామాలతో పాటు మరిన్ని గ్రామాల్లో వైసిపి నాయకులతో కలిసి మూడు రాజధానులకు మద్దతుగా తుగ్గలి నుండి పెరవలికి పాదయాత్రగా వెళ్లి పెరవలి రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రాంతాల అభివృద్దిని ప్రతిపక్షం అంగీకరించడం లేదని ఆరోపించారు. ఒక్కచోటనే అభివృద్ధి అనేది సరికాదని ఆయన అన్నారు. సృష్టించిన సంపద అన్ని ప్రాంతాలకు సమానంగా వినియోగించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మూడు రాజధానులు నెలకొల్పుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే రాయలసీమ ప్రాంతాలు అన్ని రంగాలలో వెనుకబడ్డారని మరో తప్పిదం జరగకుండ ఉండాలంటే ప్రజలు చంద్రబాబు మాయలో పడవద్దు అని ఆయన కోరారు. పాలన వికేంద్రీకరణ ద్వార అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని సిఎం జగన్ ఆరాటపడుతుంటే టిడిపి అధినేత చంద్రబాబు మాత్రం ఇందుకు విరుద్దంగా విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మూడు ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందడం


పాదయాత్రగా వెళ్తున్న వైసిపి నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

కొరకే మూడు రాజధానుల ప్రతిపాదనను సిఎం జగన్ తీసుకొచ్చారని అది ఏ కులానికి మతానికి వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. వికేంద్రీకరణ అంటే మూడు ప్రాంతాలకు సంబంధంగా చెందాలని అన్నారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రభుత్వంపై విషంచిమ్మేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. సీమ ప్రజలను పట్టించుకోని చంద్రబాబుకు తగిన బుద్ది చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ అట్లగోపాల్‌రెడ్డి,వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి,కోఆప్షన్ సభ్యుడు చాంద్‌భాషా,ఎంపిటిసి రాజు,వైసిపి నాయకులు ఎర్రగుడి రామచంద్రారెడ్డి, అట్లా బసిరెడ్డి,నాగభూషణంరెడ్డి,శభాష్‌పురం హనుమంతు,జొన్నగిరి గుంతారావు,తేరప్ప,సత్యప్ప,రాంపురం గంగాధర్,ఓబులేషు,గోవిందరాజులు, రామాంజనేయులు,గంపల కృష్ణయ్య,చెన్నంపల్లి శవాసి,రంజాన్,సుభాన్,మాజీ సర్పంచ్‌లు పురుషోత్తం,దేవ రాజు,సర్పంచ్‌లుకమల్‌భాష,రాచప్ప,మునేంద్ర, రాతన,సురేష్,నరసింహల పాల్గొన్నారు.

# గెలుపోటములను సమానంగా తీసుకోవాలి


బహుమతిని అందిస్తున్న అభిలాష్‌రెడ్డి

**ప్యాపిలి అక్టోబరు6(ప్రభాతవార్త):** క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని నంద్యాల పార్లమెంట్ బిసి సెల్ అధికార ప్రతినిధి బోరెడ్డి అభిలాష్‌రెడ్డి అన్నారు. స్థానిక జడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో బోరెడ్డి ప్రకాష్‌రెడ్డి జ్ఞపకార్థం నిర్వహించిన క్రికెట్ పోటిలలో విజయం సాధించి జట్టుకు గురువారం బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ పోటిలలో బిసి కాలనీకి చెందిన జట్టు విజయం సాధించిందని పేర్కొన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించారు. క్రీడా పోటిల నిర్వహణ వల్ల గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించే అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడ క్రీడా పోటిలను నిర్వహిస్తామని తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు కూడ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రిడలను ప్రోత్సహించే విధంగా పోటిలను నిర్వహించడానికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్న సుంకయ్య, బిసి సెల్ అధికార ప్రతినిధి రామ్మోహన్‌యాదవ్, గండికోట పెద్ద రామాంజనేయులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్దలతో ముగిసిన జూలుస్ (జాతర్థలు) వేడుకలు


మశీదులో ముస్లీంలతో పాటు ప్రార్థనలో పాల్గొన్న జిసిఆర్

**కోవెలకుంట్ల,అక్టోబరు 6,ప్రభాతవార్త :** మోహరము ముగిసిన పిదప 40రోజుల తర్వాత ముస్లీ ంలు చివరి రోజున చేపట్టి (జులుస్) జాతర్థలు వేడుకలు భక్తి శ్రద్దలతో చేపట్టారు.కోవెలకుంట్ల పట్టణంలోని గాందీనగరులో ఉన్న సయ్యద్‌లు బుదవారము మద్యహ్నము నుండి సాయంత్రము 3గంటల వరకు ఎంతో భక్తి శ్రద్దలతో జాతర్ల వేడుకులు చేపట్టారు. ఈ వేడుకల్లో పట్టణ ఉపసర్పంచు జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఇందులో బాగంగా పెద్ద ఎత్తున ఊరేగింపు కార్యక్రమము నిర్వహించారు. ఈ వేడుకలకు షియా ముస్లీంలు అదిక సంఖ్యంలో పాల్గొన్నారు.జిసిఆర్ వెంటనే అయన కుమారుడు సుధీరురెడ్డి పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ దుర్గామాత నిమజ్జనోత్సవం


దుర్గామాత విగ్రహం ముందు చెక్కభజన చేస్తున్న కళాకారులు

**బేతంచెర్ల, అక్టోబర్6, ప్రభాతవార్త:** దసరా నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని వివిధ కాలనీలల్లో పూజలందుకున్న దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా జరిగిం ది.పట్టనణంలోని సంజీవనగర్, హనుమాన్ నగర్, దుర్గాపేట, శ్రీనగర్ కాలనీ,బుడగజంగాల కాలనీ,పాతబస్టాండ్ సమీపంలో కొలువైన అమ్మవారి విగ్రహాలను ఆయా ఉత్సవ కమిటీలు ప్రత్యేక వాహనాల పై వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.సీఐ ప్రీతమ్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు మధ్య హిందూ ప్రముఖులు మారుతిశర్మ,గౌరు ఉసేన్‌రెడ్డి,వివిధ హిందూ సంస్థల ప్రతినిధుల ఆధ్వర్యంలో వినాయకఘాట్ వద్ద నిమజ్జన కార్యక్రమం జరిపారు.

# పెద్దమ్మ ఆలయానికి రూ.50వేలు విరాళం


విరాళాన్ని అందజేస్తున్న దాత విజయ్‌కుమార్‌రెడ్డి

**బనగానపల్లెరూరల్, అక్టోబర్6, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం టంగుటూరు గ్రామంలోని శ్రీ పెద్దమ్మ ఆలయానికి అదే గ్రామానికి చెందిన నెమలి విజయ్‌కుమార్‌రెడ్డి ఆయన సతీమణి నెమలి శారద దంపతులు రూ.50, 112లు విరాళాన్ని ఆలయ నిర్వాహకులు రామ గంగిరెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబానికి చెందిన నెమలి వెంకట నారాయణరెడ్డి,నాగమ్మ మరియు తల్లి నాగసరస్వతమ్మ జ్ఞాపకార్థం పెద్దమ్మ ఆలయం మరియు అన్నసత్రం వద్ద జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతుగా విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు.ముందుగావిజయ్‌కుమార్‌రెడ్డి తమ తండ్రి నెమలి వెంకటరెడ్డి,పిల్లలు వెంకటలాస్య,హిందుప్రియలతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు రామగంగిరెడ్డి దాత కుటుంబ సభ్యులకు ఆలయం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# బోయ బొంతిరాళ్లలో ఘర్షణ వ్యక్తి మృతి



**క్రిష్ణగిరి,అక్టోబర్6,ప్రభాతవార్త :** మండల పరిదిలోని బోయబొంతిరాళ్ల గ్రామంలో ఇరువర్గాల మద్య చెలరేగిన ఘర్షణలో గ్రా మానికి చెందిన పెద్దమాదన్న(65) అనే వ్యక్తి మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు 4వ తారీఖు సాయింత్రం 5.30 గంటల సమయంన మాధవకృష్ణ తనకున్న 70మే కలను తోలుకొని ఇంటికి వస్తున్నప్పుడు నవీనపాటి వారి ఇండ్ల సమీపంనకు రాగానే మేకల మంద నుండి ఒక మేక వారి ఇంటి ముందు ఉన్న చొప్ప బండి మీద ఉన్న చొప్పను తిన్న ది.గోపాలు కూతురు చల్లకోలతో కొట్టినది.దీంతో మాదవకృష్ణ వారించినాడు.ఈ విషయంపై మాట మాట పెరిగి ఘర్షణ చెలరేగింది.ఈ కొట్లాటలో జె.గోపాలు,శివశంకర్,నవీనపాటి,ఛంద్రశేఖర్,రాజశేఖర్,రామాంజినేయులు,జొన్నురాముడు, భీమలింగ ప్ప,వెంకటరాముడు,క్రిష్ణమూర్తి రామలింగప్ప,మల్లికార్జున,జగదీశు,పులిరాజు,మల్లికార్జున,గోపాలు, బాలరాజు, రాముడు,పులికొండ,చంద్రశేఖర్‌లు కలిసి మృతుడు పెద్దమాదన్న ఇంటిపై దాడికి వెళ్లి రాడ్లు,పట్టుడు కట్టెలు తీసుకొని వెళ్లారు.కట్టెలు కొట్టే విషయంలో పట్టించినారని,అలాగే రేషన్ బియ్యం విషయంలో మనస్పర్థలు ఉన్నాయి.దీనిని మనస్సులో ఉంచుకొని దాడికి పాల్పడినారు.అడ్డం వచ్చిన మాబు మరికొంత మందిపై దాడికి పాల్పడినారు.ఈ దాడుల్లో రక్తగాయాలు అయినాయి.వీరిని ఆసుపత్రికి తరలించగా అక్కడ కోటుకోలేక పెద్దమాదన్న మృతిచెందినాడు.మృతుడు కొడుకు మాధవకృష్ణ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు,

# ఈనెల 22లోపల భూహక్కు పత్రాలు ముద్రణ కావాలి

– కలెక్టర్లకు సిసిఎల్ఎ స్పెషల్ సెక్రటరీ అదేశాలు


విడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జేసి

**నంద్యాల, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర సర్వే పూర్తి అయినా 2 వేల గ్రామాల్లో భూ హక్కుదారులకు జగనన్న భూహక్కు, భూరక్ష పత్రాలు ఈనెల 22లోపల ముద్రణ చేయాలని అందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భూ పరిపాలన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి సాయిప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను అదేశించారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుంచి విడియోకాన్ఫరెన్స్ నిర్వహిచారు. విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఇన్‌చార్జ్ ఆర్డీఓ మల్లిఖార్జునలు, ల్యాండ్ అండ్ సర్వే సహాయ సంచాలకులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సాయిప్రసాద్ మాట్లాడుతూ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో డ్రాఫ్ట్ పబ్లికేషన్‌తో పాటు సంబంధిత వివరాలు పరిశీలించి ఈనెల 15 నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకొని నివేదికలు అందించాలని ఆయన తెలిపారు. నిర్దేశించిన లక్ష్యం మేరక సరిహద్దు రాళ్ల నాటే ప్రక్రియలను పూర్తిచేయాలన్నారు. మ్యూటేషన్ కోసం అందిన దరఖాస్తుల్లో నిర్దేశించిన సమయంలోగ పరిష్కరించాలని, మ్యూటేషన్ బియాండ్‌ఎస్ఎల్ఎలోకి వెళ్లితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను అదేశించారు. మ్యూటేషన్ కరెక్షన్, ట్రానాక్షన్, మ్యూటేషన్ రిజెక్టు కారణాలు, 22 (ఎ) కేసులు, చుక్కల భూములు, కుల ఆదాయ సర్టిఫికెట్‌లు, కోర్టుకేసుల పురోగతి తదితర అంశాలపై కలెక్టర్లతో సమీక్షిసత వివరాలు అడిగి తెలుసుకున్నారు. నంద్యాల జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ సమగ్ర భూసర్వేలో భాగంగా డ్రాఫ్ట్ పబ్లికేషన్, సరిహద్దు రాళ్ల నాటే ప్రక్రియను వేగవంతం చేయాలని మ్యూటేషన్ దరఖాస్తుల మీద ప్రత్యేక దృష్టిపెట్టి పెండింగ్‌లేకుండా క్లియర్ చేయాలని అధికారులను అదేశించారు.

# సీఐ,ఎస్ఐలను సన్మానించిన ఆర్యవైశ్య సంఘం

**బనగానపల్లెరూరల్, అక్టోబర్6, ప్రభాతవార్త:** దసరా పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల విషయంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా విధి నిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరిస్తున్న బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు,పట్టణ మరియు రూరల్ ఎస్ఐలు పి.రామిరెడ్డి,శంకర్‌నాయక్‌లను మంగళవారంపేట అమ్మవారిశాల ఆర్యవైశ్య సంఘం కమిటీ కీలక సభ్యులు బుధవారం రాత్రి అమ్మవారిశాలలో శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు రోటరీ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ వంకధారి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో సముద్రాల అన్వేష్,వంకధారి సూర్యతేజా,గుండా రవికుమార్,నూకల హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం అమ్మవారిశాల ప్రాంగణంలో అల్పహారం ఏర్పాటు చేశారు.అమ్మవారి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాకారులు,చెక్కభజన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.

# జాగృతి రీడింగ్ రూమ్‌ను ప్రారంభించిన బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, అక్టోబర్6, ప్రభాతవార్త:** ఉమ్మడి రాజధాని హైదరాబాద్ ఎస్సార్‌నగర్ నందు బనగానపల్లె మండలం చెరువుపల్లెకు చెందిన శరత్ ఆహ్వనం మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి ప్రారంభించారు.ముందుగా బీసీ ఇందిరారెడ్డి శరత్ దంపతులను ఆశీర్వదించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ జాగృతి రీడింగ్ రూమ్ వల్ల పెద్దలకే కాకుండా పిల్లలకు ఆలోచన శక్తి పెంపొందించే విధంగా ఉంటుందన్నారు.ఇది భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చెందాలని బీసీ ఇందిరారెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శరత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పోందిన ఆర్మీ జవాన్‌కు ఘన సన్మానం

**ఎమ్మిగనూరు అక్టోబర్ 06 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ దేశ భక్తి కలిగి ఉండాలని ఆర్మీ జావాన్ బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ గొల్ల నరసప్ప కోరారు. గురువారం బీఎస్ఎఫ్ గొల్ల నరసప్ప పదవి విరమణ పొందడంతో పరమాన్ దొడ్డి గ్రామ ప్రజలు ప్రదాన రహదారి నుండి ఊరిగింపుగా గ్రామంలోకి ఆహావానం పలికి ఘనంగా సన్మానం చేశారు. ఈసందర్భంగా నరసప్ప మాట్లాడుతూ దేశ సేవ చేయాలనే లక్ష్యంతో 2002లో బీఎస్ఎఫ్‌లో చేరాను అని డిల్లి, మణిపూర్, గుజరాత్, రాజస్థాన్, ఒరిస్సా, అస్సాం, త్రిపుర, జమ్ముకాశ్మీర్, ఉత్తర ప్రదేశ్ లోని బంగ్లాదేశ్ సరిహద్దు,పాకిస్తాన్, చైనా బార్డర్లలో విదులు నిర్వహించానని దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సైనికులు చేస్తున్న సేవలను దేశ ప్రజలు స్మరించుకోవాలిని వారికి ప్రతిఒక్కరు అండగా నిలవాలని కోరారు. ఈకార్య క్రమంలో గ్రామ పెద్దలు జీ రంగన్న, శ్రీనివాసనాయుడు, టి అనుమప్ప, గిడ్డయ్య, చాకలి కర్రెన్న, ఉసేని, జోజెఫ్ నల్లారెడ్డి, పరమేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు అందజేత



**కౌతాళం, అక్టోబర్06, ప్రభాతవార్త ;** రాష్ట్ర ప్రభుత్వం దేవదాయశాఖ పాలకమండలి పిలుపునివ్వడంతో దరఖాస్తును ఆహ్వానించింది. కౌతాళం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద గ్రామంలో వెలిసిన ఉరుకుంద నరసింహస్వామి (ఈరన్నస్వామి) దేవస్థానం ఆలయ అధికారులకు వైఎస్సార్సీపీ నాయకులు నాగరాజుగౌడ్ దరఖాస్తు యొక్క పత్రాలను ఆలయ అధికారులకు అందజేశారు. ఈ దరఖాస్తు పత్రాలను పై అధికారులకు అందజేయడం జరుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు. శనివారం వరకు దరఖాస్తులు అందజేసేందుకు అవకాశం ఉందని చెప్పారు.

# ఒక్క రాజధాని వద్దు...మూడు రాజధానులు ముద్దు


మూడు రాజధానులకు మద్దతు తెలుపుతున్న నాయకులు

**నందవరం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** ఒక్కరాజధాని ఒక్క ప్రాంత అభివృద్ధి వద్దు..మూడు రాజధానులు మూడు ప్రాంతాల అభివృద్దే ముద్దని మండల వైసీపీ నాయకులు మండల కన్వీనర్ శివారెడ్డి, గౌడ్, కనవీడు లక్ష్మీకాంత్‌రెడ్డి, ముగతి వీరుపాక్షిరెడ్డిలు అన్నారు. రాష్ట్రంలో కొంతమంది ఒక్క ప్రాంత అభివృద్ధిని కోరుకునే వారి మనసులను మార్చే విధంగా చూడాలని మండల కేంద్రంలో వెలసిన శ్రీమాత బంగారమ్మ అవ్వ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 టెంకాయలు కొట్టి అమ్మవారికి ఫలాలు సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రాజధానుల ఏర్పాటు అయితే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఇందుకోసమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వికేంద్రీకరణ భావనను ప్రజల్లోకి తీసుకొని వెళ్లె కార్యక్రమంలో భాగంగా విజయదశమి రోజున వికేంద్రకిరణ బిల్లుకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సోమలగూడూరు వెంకటేశ్వర్‌రెడ్డి, పోనకలదిన్నె జైపాల్‌రెడ్డి, నాగరాజు, గురజాల నరసింహారెడ్డి,ఇబ్రహీంపురం పురుశోత్తమ్‌రెడ్డి, మాచాపురం గాలేన్న, జయరాజు, నాగలదిన్నె షెక్‌అహమ్మద్, నాగప్ప, శరత్, నందవరం సర్పంచ్ తోట సావిత్రీ, రంగముని , యల్లాగౌడ్, రమేష్‌గౌడ్, నిఖీల్, కైరవాడి చంద్, గంగవరం వీరుపాక్షిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించి గ్రామానికి పేరు తీసుకురావాలి


విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న నాయకులు

**ఆస్పరి,అక్టోబరు 6,ప్రభాతవార్త :** క్రీడాకారులు ఆటల్లో బాగా రాణించి తమ గ్రామానికి,మండలానికి మంచిపేరు తీసుకురావాలని టిడిపి యువ నాయకుడు కె సతీష కుమార్,యూత్ కన్వీనర్ రాఘవేంద్రలు అన్నారు. దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గురువారం ఆస్పరి,సాదాపురం జట్లు తలపడ్డాయి. చివరకు ఆస్పరి లెవెన్స్ జట్టు విజేతగా నిలిచింది. రెండు జట్లకు అతిథుల చేతుల మీదుగా నగదు బహుమతులను అందచేశారు. మొదటి బహుమతి రూ.10,016లు టిడిపి నాయకుడు సతీష్‌కుమార్,టిడిపి యూత్ కన్వినర్ రాఘవేంద్ర,రెండవ బహుమతి రూ.5016లు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవిలు విజేతలకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడాకారులు క్రీడలను స్నేహభావంతో ఆడాలని సూచించారు. ఆటలో గెలుపోటములు సహజమని కావున రెండింటిని సమానంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూత్ నాయకులు మహేష్,శేఖర్,ఫోటో వీరేష్,అక్బర్,తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు మారేష్,ఆర్గనైజర్లు అక్బర్,మహేష్,విజయ్,రాము,సంజన్న,బాలు తదితరులున్నారు.

# టిడిపి విజయానికి కృషి చేయండి

:- టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వైకుంఠం మల్లికార్జునచౌదరి


సమాధులకు పూజలు నిర్వహిస్తున్న

**చిప్పగిరి,అక్టోబరు 6,ప్రభాతవార్త :** ఆలూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి విజయం కోసం నాయకులు,కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వైకుంఠం మల్లికార్జున చౌదరి అన్నారు. దసరా పండుగ సందర్భంగా చిప్పగిరిలో డిసిసి మాజీ చైర్మన్ వైకుంఠం శ్రీరాములు దంపతులు సమాధులకు బుధవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబును మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసర ముందన్నారు. అనుభవం కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. తిరోగమనంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించగల సత్తా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడుకి ఉందన్నారు. గ్రామంలో నిర్మించే సాయిబాబా మందిరానికి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని ఆయన అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భీమలింగప్ప చౌదరి,కాయ పెద్దన్న,రామాంజనేయులు,కొక్కో నాగరాజు,బాలగోపాల్,పెద్దయ్య,రామాంజనేయులు పాల్గొన్నారు.

# 'వికేంద్రీకరణతోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ది : జడ్పీచైర్మెన్'


పూజల్లో పాల్గొన్న జడ్పీచైర్మెన్ తదితరులు

**కొలిమిగుండ్ల, అక్టోబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పరిపాలనా వికేంద్రీకరణ చేపట్టడం ద్వారానే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి సాధించగలవని ఉమ్మడి కర్నూల్ జిల్లా పరిషత్ చైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. బుధవారం మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని లలితాసుందరేశ్వరస్వామి ఆలయంలో జడ్పీచైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, వైసీపీ యేవనేత, సాయినాథ మినరల్స్ ఇడి పేరం నందకిశోర్‌రెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, కామిని తిమ్మారెడ్డి, నందిపాడు గుర్విరెడ్డి, బీగాల వెంకటసుబ్బయ్య, పెద్ద వెంతుర్ల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పరిపాలనా వికేంద్రీకరణ జరగాలని, మూడు రాజధానులు ఏర్పడాలని పూజలు నిర్వహించారు. పరిపాలన వికేంద్రీకరణను అడ్డుకుంటున్న ప్రతిపక్షాల మనసు మారాలని, ముఖ్యమంత్రి జగన్‌ను దేవుడు నైతిక బల ం అందించచాలని విజయదశమి రోజున పూజలు నిర్వహించినట్లు జడ్పీచైర్మెన్ పాపిరెడ్డి పెర్కొన్నారు. గతంలో కేవలం హైదరాబాదు అభివృద్ధి జరగడంతో ఇతర ప్రాంతాలు నష్టపోయాయని, మరోసారి అలా జరిగి ప్రాంతీయ విద్వేషాలు రాకూడదంటే అన్ని ప్రాంతాలు సమానంగా అబివృద్ధి చెందాల్సిన అవసరం వుందని అయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సచివాలయాల్లో సదరం సర్టిఫికేట్‌లకు బుకింగ్

**నంద్యాల విద్య, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** సదరం ధృవీకరణ పత్రాలు పొందేందుకు అర్హతగల దివ్యాంగులు సచివాలయాల్లో స్లాట్ బుకింగ్‌లు ప్రారంభమవుతున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అక్టోబర్ నుంచి డిసెంబర్ నెల వరకు స్లాట్‌లు అందుబాటులోకి వచ్చాయి. అర్హతగల దివ్యాంగుల అభ్యర్థులు అన్ని గ్రామవార్డు సచివాలయాలకు వెళ్లి స్లాట్ బుక్‌చేసుకున్నవారికి రాష్ట్రవ్యాప్తంగా 171 ప్రభుత్వ అసుపత్రుల్లో ఆర్థోపెడిక్, మానసిక, కంటి, ఈఎన్‌టి వైద్యులు పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి ధృవీకరణ పత్రాలు జారీచేస్తారు. గతంలో ఏ జిల్లాకు చెందిన వారు ఆ జిల్లాలోని అసుపత్రుల్లో స్లాట్ బుకింగ్ చేసుకొని స్క్రీనింగ్‌కు హాజరుకావాల్సి ఉండేది. విద్యా, ఉపాధి, కుటుంబాల అవసరాల నిమిత్తం ఇతర జిల్లాల్లో నివసించేవారు కూడ సదరం సర్టిఫికేట్ కొరకు సొంత జిల్లాలకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఏ ప్రాంతంలోనైనా సదరం స్క్రీనింగ్‌కు హాజరై సర్టిఫికేటులు పొందే అవకాశం కల్పించింది. సదరం స్క్రీనింగ్ పరీక్షలకు అర్హులైన వారు వినియోగించుకోవాలని ఆఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# కామ్రెడ్ తిక్కన్న అశయాలను కొనసాగిద్దాం

**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి, రాష్ట్ర నాయకులు కామ్రెడ్ తిక్కన్న మరణం పీడిత ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని సిపిఐ ఎంఎల్ న్యూడెమో క్రసి పార్టీ నంద్యాల డివిజన్ కార్యదర్శి శంకర్, ఐఎఫ్‌టియు ఉపాధ్యక్షులు మోహన్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రఫీ, కోశాధికారి చౌడప్పలు పేర్కొన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. ఈనెల 9న ఆయనకు సంతాప సభ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. జిల్లాలో సారా వ్యతిరేక ఉద్యమంలో చురుగ్గా పాల్గొని కరువు సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఇటీవల అధికార పార్టీ ఎమ్మెల్యేలు దళితుల స్థలాలు ఆక్రమించుకున్నప్పుడు వారందరిని ఐక్యం చేసి ఎదుర్కొని వారిపక్షాన పోరాటాలు చేసి జైలుకెళ్లారని తెలిపారు. ఆయన అశయసాధనకు మనమంతా కృషిచేయాలని పేర్కొన్నారు. కార్మికుడిగా పనిచేస్తు ఆ పరిశ్రమ యాజమాన్యం శ్రామికుల దోపిడికి వ్యతిరేకంగా కార్మికుల వేతనాల పెంపుకోసం కృషిచేశారని పేర్కొన్నారు. విప్లవ పోరాట యోదులైన చంద్రపులారెడ్డి, నీలం రామచంద్రయ్య ఇచ్చిన విప్లవస్ఫూర్తితో విప్లవ రాజకీయ పార్టీలో చేరారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహమ్మద్ ఖాజామియ, మౌలిసా, వలి, షఫీ, నాగర్, వంశీ, వినోద్, రవితో పాటు పలువురు పాల్గొన్నారు.


కరపత్రాలను విడుదల

## అకాల వర్షం..పంట నష్టం..!



నీటమునిగిన పంటను చూపుతున్న రైతు

**ఆదోని రూరల్,అక్టోబరు 6,ప్రభాతవార్త :** అకాల వర్షం రావడంతో పొలాల్లో నీరు ఆగి పంట నీటమునగడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మండల పరిధిలోని నాగలాపురం గ్రామానికి చెందిన రైతు రామకృష్ణ 1ఎకరా50సెంట్ల పొలంలో ఉల్లి,మిరప పంటలను సాగు చేశాడు. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి పొలంలో నీళ్ల ఆగి పంట నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. సాగు కోసం అప్పు చేసిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో భంగం వాటిల్లితే ఉపేక్షించం

-వన్‌టౌన్ సిఐగా బాధ్యతలు తీసుకున్న కృష్ణయ్య

**నంద్యాల క్రైం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పర్యవేక్షణలో భంగం వాటిల్లితే ఉపేక్షించేది లేదని బాధ్యతలు చేపట్టిన సిఐ కృష్ణయ్య హెచ్చరించారు. పట్టుమని నెలలు గడువకముందే సురేంద్ర హత్యకేసులో సిఐ అదినారాయణరెడ్డిని విఆర్‌కు పంపిన విషయం పాఠకులకు విధితమే విధి నిర్వహణలో అలసత్వం వహించారని డిఐజి సునిల్ సెంథిల్‌కుమార్ అదేశాల మేరకు సిఐని విఆర్‌కు పంపించారు. తాజాగా సిఐ కృష్ణయ్య బాధ్యతలు చెపట్టి కొద్దిసేపు విలేఖరులతో మాట్లాడారు. తాను ఈ జిల్లా సుపరిచితున్ని ఎస్ఐగా నంద్యాల త్రీటౌన్, పెద్దకంబలూరు, కోసిగి, ఎస్‌బి, రైల్వే, సిసిఎస్, అక్కడి నుంచి ప్రమోషన్‌పై మదనపల్లి, కర్నూలు, పత్తికొండ, పొరుగు జిల్లా అయిన చిత్తూరు నుంచి బదిలీపై వచ్చారు. ఆత్మకూరు సిఐగా కూడ పనిచేశారు. అటుతరువాత ఇటీవల వన్‌టౌన్ సిఐగా విధుల్లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో నాకు ఎంతో అవగాహన ఉందన్నారు. నంద్యాల పట్టణంలో మంచి పట్టుందని తెలిపారు. అసాంఘీక శక్తులపై ఉక్కుపాదం మోపుతానన్నారు. చట్టపరిధిలో ఉన్న కేసులను తక్షణమే పరిష్కారమార్గాన్ని చూపిస్తానని చెప్పారు.

## అన్నా క్యాంటీన్ కోసం సెల్ టవర్ ఎక్కిన యువకుడు



**మిడుతూరు,అక్టోబర్ 6,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మిడుతూరులో అన్నా క్యాంటీన్ ప్రారంభించాలని, నారా చంద్రబాబునాయుడు సి.యం.కావాలి, రమేష్‌రెడ్డి ఎమ్మెల్యే కావాలి, నేను బైరెడ్డి సిద్దార్థరెడ్డి మనిషి అంటూ ఒక యువకుడు బుధవారం సెల్ టవర్ ఎక్కి హాల్ చల్ చేశాడు. మిడుతూరుకు చెందిన మురళీ అనే వ్యక్తి సెల్ టవర్ ఎక్కి వెంటనే అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని కేకలు వేశాడు. రాత్రి సమయం వరకు ఇదే పరిస్థితి కొనసాగింది. చివరికి పోలీసులు జోక్యం చేసుకొని ఆ యువకునికి నచ్చజెప్పి రాత్రి 8గంటలకు సెల్ టవర్ నుండి దిగేలా చర్యలు తీసుకున్నారు.

## మూడు రాజధానుల తోనే రాష్ట్రాభివృద్ధి -ఎమ్మెల్యే



**నందికొట్కూరు,అక్టోబర్ 6,ప్రభాతవార్త:** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మూడు రాజధానులతోనే సాధ్యమవుతుందని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు దసరా పండుగ సంధర్భంగా నియోజకవర్గంలోని దేవాలయాలలో మూడు రాజధానుల ఏర్పాటుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అలాగే అడ్డుకునే వారి మనస్సులు మారాలని కోరుతు ఎమ్మెల్యే శ్రీశ్రీశ్రీచౌడేశ్వరీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఒకే ప్రాంతంలో అభివృద్ధి జరిగితే భవిషత్తులో మరో సారి ఆంధ్రప్రదేశ్ ముక్కలు అయ్యేందుకు అవకాశం అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం వికేంద్రీకరణ బావనను మరింత బలంగా ప్రజలలోకి తీసుకెళ్ళాలని ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోమాన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు ఏపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల లోని జడ్పీటిసి, యం.పి.పి.లు, సర్పంచులు, యం.పి.టి.సి.లతో కలిసి ప్రత్యేక పూజలు, ప్రెస్‌మీట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దు అకాడమి డైరెక్టర్ అబ్బుల్ షకూర్‌మియ్య, ఎపి రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ డైరెక్టర్ రమాదేవి,సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్లరబ్బానీ, కౌన్సిలర్ ధర్మారెడ్డి, వైకాపా నాయకులు విక్టర్‌బాబు, దేశెట్టి శ్రీనువాసులు, రిటైర్డ్ ఎస్సై జాన్, బాలస్వామి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామాపురం వద్ద రోడ్డు ప్రమాదం - ఒకరు మృతి



**అవుకు, అక్టోబర్6,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని రామాపురం గ్రామంలో గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బైక్ పై వెలుతున్న వడ్డె వెంకటేష్(50) మృతి చెందడం జరిగింది. వివరాల్లోకి వెళితే కొలిమిగుండ్లకు చెందిన వడ్డె రాముడు కొడుకు వడ్డె వెంకటేష్ రామాపురం గ్రామంలో పాలీష్ ఫ్యాక్టరీలో పనిచేస్తు జీవనం సాగించేవారు. గురువారం తెల్లవారుజామున వడ్డె వెంకటేష్ స్వగ్రామానికి బైక్ పై వెలుతుండగా బెంగుళూరు నుండి నంద్యాలకు వెలుతున్న ఇంద్ర డీలక్స్ బస్సు ఢీకొనడంతో వెంకటేష్ అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద ఘటనను పరిశీలించారు. అనంతరం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జగదీశ్వరరెడ్డి తెలిపారు.



నీటిల్లో మగ్గుతున్న మొక్క జొన్న

## వర్షార్పణం అవుతున్న ఖరీఫ్ పంటలు

- 8 రోజులుగా విరామం లేకుండా కురుస్తున్న వర్షము
- సెప్టెంబరులో అనావృష్టి - అక్టోబరులో అతివృష్టి నా? - అందోళనలో రైతులు

**కోవెలకుంట్ల,అక్టోబరు 6,ప్రభాతవార్త :** బంగాళాఖాతములో కొనసాగుతున్న అల్ప పీడన ప్రభావాలతో 8 రోజులుగా నిత్యము వర్షము కురుస్తునే ఉండటముతో ఖరీఫ్‌లో అరకొరగా సాగు చేసిన పంటలు వర్షార్పణము అవుతున్నాయి.జిల్లా వ్యాప్తంగా గత 8 రోజులుగా కుండ పోత అతిబారీ వర్షాలు కురుస్తునే ఉన్నాయి. కొన్ని ఈ సెప్టెంబరు చివరి నుండి అక్టోబరు 6వ తేది వరకు అ ంటే గురువారము రోజు కూడా ఉదయము నుండి రాత్రి వరకు వర్షకు కురుస్తునే ఉంది. గత 5 రోజుల క్రితము కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లో ఏకంగా వర్షాలు పడుతునే ఉన్నాయి.జూన్ జూలై,అగస్టు మాసాల్లో అడపాదడపా కురిసిన వర్షాలకు రైతులు డివిజన్‌లో విస్తారంగా మిరప. కంది, జొన్న, మొక్క జొన్న మినుము పంటలను సాగు చేశారు.ముఖ్యగాం మినుము, జొన్న పంటలను అరకొర తడితో రైతులు సాగు చేశారు.అనంతరము వర్షము కోసం రైతులు నింగికి చూడసాగారు. అయితే సెప్టెంబరు చివరి అంటే అమావాశ్య వరకు చినుకు రాలలేదు. అనంతరము అమావాష్య పోయిన రెండవ రోజు నుండి నేటి వరకు నిత్యము కురుస్తునే ఉంది.అమావాస్య ముగిసిన పిదప రెండవ రెండవ రోజు దాదాపు 8సెటీమీటర్ల వర్షము కురిసింది. దీనితో రైతులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. అయితే మరుసటి రోజు ఏకంగా 11సెంటీ మీటర్ల వర్షము కురువడముతో రైతుల అశాలు గాలిలో కలిసి పోయాయి. దీనితో రైతులు సాగు చేసిన మొత్తం పంటలన్నీ వర్షార్పణము అయ్యాయి. నేటికి వర్షము కురుస్తునే ఉంది. ముఖంగా మినుము, జొన్న, మొక్క జొన్న పంటలు నీటిలో మగ్గుతున్నాయి. వర్షము నీటి బయటకు పెట్టడానికి కూడా వీలు లేకుండా పోయిందని రైతులు అంటున్నారు. ఎక్కడ చూసిన పొలాల్లో చెరువులనుతలపించే విదముగా వర్షము నీరు నిల్వ ఉంది.దీనితో పంట పోలాల్లో ఉన్న వర్షపు నీరు బయటకు వెల్లడానికి కుదరలేదు. దీనితో రైతులు సాగు చేసిన పంటలు నీటిలో మగ్గక తప్పడము లేదు.దీనితో 8 రోజులుగా ఎడతెరవపి లేకుండా నిత్యము కురుస్తునే ఉండటముతో గ్రామాల్లో ఉన్న మట్టి మిద్దెలు, పురాతన భవనాలోకి నీరు ఒరుపు రూపములో వస్తుంది. దీనితో గ్రామీణ ప్రజలు అందోళన చెందుతున్నారు. అలాగే వర్షాల వల్ల పల్లె వెలుగు బస్సులను అర్టిసి పూర్తిగా రద్దు చేసింది. ముఖ్యంగ సంజామల మీదుగా తిమ్మనాయునిపేట, తాడిపత్రి,అలాగే ముక్కమల్ల మీదుగా అవుకు లింగాల, నంద్యాల, సర్వీసులను నిలిపి వేశారు.అయితే సెప్టెంబరు మాసము చివరి వరకు అనావృష్టి కాగా అనంతరము అతివృష్టిగా మారిందని రైతులు అంటున్నారు.ఈఅల్పపాడనము మరో రెండు రోజుల పాటు కొనసాగు తుందని పురాతన భవనాలు కూలుతాయో అయనే భయం వారినొఇ వెంటాడు తుంది.దీనితో గ్రామీణీలు అందోళన చెందుతున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ దుర్గామాత నిమజ్జనోత్సవం

**మిడుతూరు,అక్టోబర్ 6,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మిడుతూరులో దసరా శరన్నవ రాత్రుల మహోత్స వాలలో బాగంగా మొట్ట మొదటి సారిగా అధిష్టింప జేసిన దుర్గామాతను ఎస్ఆర్‌బీసీ వాగులో నిమజ్జనం చేశారు. మొదటి స్థానికంగా కొలువైన దుర్గామాతకు గత 9 రోజులుగా సాంప్రదాయబద్ధంగా పూజలు, కుంకుమా ర్చనలు, హోమాలు అర్చకులు సతీష్ అధ్వర్యంలో జరిగాయి. నందికొట్కూరు వారిచే ఏర్పాటు చేసిన చిన్నారుల భరత నాట్యం భక్తులను విశేషంగా ఆకటుకొని పలువురి ప్రసంశలు పొందింది. ఈ సంధర్భంగా బచ్చు పుల్లయ్యశెట్టి తండ్రి బచ్చు సుబ్బయ్యశెట్టి జ్ఞాపకార్థం అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు బన్నూరు చంద్రారెడ్డి సుంకమ్మ కొడుకు పరమేష్ పర్యవేక్షణలో గురువారం మధ్యాహ్నం దుర్గామాత విగ్రహం నిమజ్జనానికి కదిలింది. గ్రామంలోని పురవీధులలో అమ్మవారిని అంగరంగ వైభవంగా ఊరేగించగా భక్తులు అమ్మవారి ఆశీర్వాదం పొందారు. మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దుర్గామాతను కోనేటిలో వేద మంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బన్నూరు రవిరెడ్డి, బన్నూరు పార్థసారధిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



పురవీధులలో ఊరేగుతున్న దుర్గామాత

## టీడీపీ అధినేత చంద్రబాబునాయుడికి భగవంతుడి మంచి బుద్ధిని ప్రసాదించాలి

- మూడు రాజధానులు ముద్దు... ఒకటి వద్దే వద్దు
- ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోనిలీగల్, అక్టోబర్06, ప్రభాతవార్త ;** ఆంధ్ర రాష్ట్రం బాగుండాలని ప్రజలంద రూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని రాష్ట్ర సీఎం మూడు రాజధానుల ఆలోచన చూడమ్ముటగా ఉందని, ఒక్క రాజధాని వద్దే వద్దని ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైకాపా ఆదేశాల మేరకు మాజీ సీఎం టీడీపీ అధినేత చంద్రబాబు మనస్సు మార్చాలని బుధవారం వైకాపా ఆధ్వర్యంలో దేవాలయాల్లో నాయకులు, కార్యకర్తలు దేవునికి పూజలు చేశారు. ఓ దేవడా మాజీ సీఎం చంద్రబాబునాయుడికి అమరావతిలో వేల కోట్ల రూపాయాలు రియల్ ఎస్టేట్ దందా వ్యాపారం కొనసాగుతుందన్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని చెప్పారు. రాష్ట్ర ఆర్థికంగా వెనకబడి ఉన్నందున మూడు రాజధానులు ఉండే గానీ అభివృద్ధి జరగదన్నారు. మూడు రాజధానులు మాజీ సీఎం ఒప్పుకోవడం లేదని, ఆయన బుద్ధిని మార్చమని దేవుడిని ప్రార్థించినట్లు చెప్పారు. సీఎం జగన్ ఏది చేసినా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమేనన్న విషయాన్ని మాజీ సీఎం బాబు గుర్తించాలన్నారు. రైతుల ముసులుగో చంద్రబాబు మళ్లీ కొత్త నాటకం ప్రారంభించడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా బుద్ధి మార్చుకొని మూడు రాజధానులకు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర నాయకులు గోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ భర్త సింహం నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

## దురాలోచన చేసే వారి మనస్సు మార్చవమ్మా దుర్గమ్మ

- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, అక్టోబర్6, ప్రభాతవార్త :** దురాలోచన చేసే వారి మనస్సు మార్చవమ్మా దుర్గమ్మ అని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి వేడుకున్నారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన చెరుకులపాడులో బుధవారం రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, గ్రామస్తులతో కలిసి విజయదశమి(దసరా) పండుగ సందర్భంగా శివాలయంలో స్వామి, అమ్మవార్లకు, ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజల అనంతరం ఆమె మాట్లాడుతూ అభివృద్ధే జగనన్న ధ్యేయమన్నారు. అభివృద్ధిని అడ్డుకోవాలనే దురుద్దేశ్యంతో చంద్రబాబునాయుడు అమరావతిని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నాడన్నారు. రాష్ట్ర ప్రజలంతా మూడు రాజధానులు కావాలని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి, కంగాటి శివారెడ్డి, కంగాటి రాంమోహన్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**--వెల్దుర్తి మస్జిద్ ఆలయాల్లో వైకాపా నాయకుల ప్రార్థనలు :**

వెల్దుర్తి పట్టణంలోని జామీయా మస్జిద్, రాజరాజేశ్వరి ఆలయాల్లో గురువారం ప్రార్థనలు ఈ కార్యక్రమంలో బ్రహ్మగుండం చైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, వైకాపా నాయకులు బొమ్మన రఘువర్దన్‌రెడ్డి, వెంకటనాయుడు, అనిల్‌రెడ్డి, జి.యస్.ఆరిఫ్, సలాంమియ్య, న్యాయవాది షేక్షావలి, ఈదురుబాష, శాలుమియ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి వికేంద్రీకరణకు మద్దతుగా ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

- మూడు ప్రాంతాల అభివృద్ధికి అందరూ సహకరించండి
- గతంలో కర్నూలు,నిన్న హైదరాబాద్ రాజధానులను కోల్పోయాం



వికేంద్రీకరణకు మద్దతుగా ఆంజనేయస్వామి ఆలయంలో టెంకాయలు కొడుతున్న ఎమ్మెల్యే

**బనగానపల్లె, అక్టోబర్6,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ ఆదేశాల మేరకు మూడు ప్రాంతాల అభివృద్ధి మరియు వికేంద్రీకరణకు మద్దతుగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం టెంకాయలు కొట్టి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని, టీడీపీ నాయకుల మనస్సులు మారేటట్లు కనికరించాలని ఆ స్వామివారికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని ఆలయ మర్యాదలతో పూలమాలలు, శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాజధానులు ఏర్పాటుచేసి అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేయాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పారు. రాయలసీమలోని కర్నూలులో న్యాయ రాజధాని, అమరావతిలో శాసనసభ రాజధాని, విశాఖపట్నంలో పరిపాలన రాజధాని మూడు ప్రాంతాలకు సమానంగా నా య్యం చేయాలనే ఉద్దేశ్యంతో ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్ ఫైజ్, దేవుడు, రమణ, భానుముక్కల సొసైటీ చైర్మన్ నీలి శ్రీనివాసులు, సైకిల్‌షాప్ మహబూబ్ వలి, పోలూరు వెంకటసుబ్బయ్య, పోలూరు కృష్ణ, రామసుబ్బారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కుమ్మరి సురేష్, ఆలిసెన్, కంబగిరి, గోరేషా, అమీర్, చాంద్‌బాషా, మహేష్, కార్పెంటర్ల సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు రాజధానులకు మద్దతుగా ప్రత్యేక పూజలు చేసిన చల్లా దంపతులు




ర్యాలీ చేస్తున్న ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి దంపతులు

**అవుకు, అక్టోబర్6,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం మూడు రాజధానులకు మద్దతుగా వికేంద్రీకరణ వలనే అభివృద్ధి సాధ్యమని ఒకే రాజధాని అమరావతి మాత్రమే ఉండాలనే తెలుగుదేశం నాయకుల మనసు మారాలనే సంకల్పంతో అవుకు పట్టణంలో శ్రీ భూలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి గుడిలో బుధవారం ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు చల్లా భగీరథరెడ్డి మరియు ఆయన సతీమణి శ్రీలక్ష్మితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరితోపాటు కలిసి కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం చల్లా భగీరథరెడ్డి మాట్లాడుతూ గతంలో లాగా హైదరాబాద్‌ను ఒకే రాజధానిగా చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇప్పుడు చాలా నష్టపోతున్నారని మరియొకసారి అలా జరగకుండా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయం వల్ల అన్ని ప్రాంతాల ప్రజలు అభివృద్ధి చెందుతారని ఆయన తెలియజేశారు. అలాగే అవుకు మండల జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు మరియు ఆ నిర్ణయం చాలా శ్రేయస్కరమైందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవుకు కోఆపరేటివ్ సొసైటీ పర్సన్ ఇన్‌చార్జ్ చల్లా విజయ్‌భాస్కర్‌రెడ్డి, అవుకు ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, జయచంద్రారెడ్డి, చల్లా విక్రాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మరియు సతీష్, శంకర్, శేఖర్, వేటూరి రమణ, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లెరూరల్, అక్టోబర్6,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక కూరగాయల మార్కెట్ సమీపంలో గల జీ మార్ట్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్వీ హాస్పిటల్‌ను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ఆసుపత్రి యజమానులు డాక్టర్ బిజ్జల శరత్‌కుమార్‌రెడ్డి ఆయన సతీమణి డాక్టర్ కృష్ణకుమారిలు పూలబొకేలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే హాస్పిటల్‌ను ప్రారంభించి హాస్పిటల్‌లోని వసతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్న పట్టణమని పట్టణ వాసులకు తగ్గట్లు అన్ని మౌలిక వసతులతోపాటు విద్య, వైద్య సదుపాయాలు కూడా ఉండాలని చెప్పారు. శరత్ కుమార్‌రెడ్డి జనరల్ మెడిసిన్, షుగర్ మరియు గుండె వైద్యనిపుణులని అలాగే ఆయన సతీమణి కృష్ణకుమారి కూడా జనరల్ మెడిసిన్ అని బనగానపల్లె పట్టణంలో మహిళలకు సంబంధించి డాక్టర్ కూడా అవసరం కూడా కాబట్టి ఆమె సేవలను కూడా బనగానపల్లె పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని పట్టణ ప్రజలకు తెలిపారు. బనగానపల్లె పట్టణ ప్రజలకు తగ్గట్లు వైద్యఖర్చులు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్లను కోరారు. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని బనగానపల్లెలో రూ.22కోట్లతో వందపడకల ప్రభుత్వాసుపత్రిని నిర్మించడం జరుగుతుందని అందులో అన్ని రకాల జబ్బులకు సంబంధించి వైద్యులు కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు.

## శ్రీమఠంలో విజయ దశమి వేడుకలు



షమీ వృక్షానికి పూజలు చేస్తున్న పీఠాధిపతి

**మంత్రాలయం,అక్టోబర్ 6,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో విజయదశమి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పీఠాధిపతి షమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ హారతి నిర్వహించి తరలివచ్చిన భక్తులకు విజయదశమి ప్రత్యేకతను తెలియజేశారు. విజయదశమి పర్వదినం సందర్భంగా శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనాన్ని వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ వేడుకల్లో ఏపి నుండే కాక కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ వేడుకల్లో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, మేనేజర్లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్‌ఓ వ్యాసరాజాచారి. ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మూడు రాజధానులే ముద్దు

- వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం
- ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి



మంచాలమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంఎల్‌ఏ

**మంత్రాలయం,అక్టోబర్ 6,ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రానికి ఒక రాజధాని వద్దు మూడు రాజధానులే ముద్దు అని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. విజయదశమి పర్వదినం సందర్భంగా ఎంఎల్‌ఏ మంత్రాలయంలోని మంచాలమ్మ దేవికి, శ్రీ రాఘవేంద్రస్వామికి 101 టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎంఎల్‌ఏ మాట్లాడుతూ మూడు రాజధానులు ఏర్పాటు అయితే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వికేంద్రీకరణ భావనను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు విజయదశమి రోజున వికేంద్రీకరణ బిల్లుకు భగవంతుని ఆశీసు ్సలు ఉండాలని కోరడం జరిగిందన్నారు. అంతకుమందు చెట్నహళ్ళి గ్రామంలో వెలసిన మారెమ్మ దేవి దేవాలయంలో టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా మాలపల్లి గ్రామంలో సర్పంచ్ సీతారామిరెడ్డి, వైసిపి నాయకులు గురురాజారావు ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద టెంకాయలు కొట్టి మొకు ్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, సర్పంచ్‌లు భీమయ్య, ఆంజనేయులు, మల్లికార్జున, ఎంపిపి రాఘవేంద్ర, ఉప సర్పంచ్ పరమేష్, వీరనాగప్ప, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా మహోత్సవ ఉత్సవాలు



జమ్మిచెట్టు వద్ద మాట్లాడుతున్న ఐపియస్ స్వామి

**నందికొట్కూరు,అక్టోబర్ 6,ప్రభాతవార్త:** దసరా పండుగ మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బుధవారం విజయదశమి సంధర్భంగా ఉదయం నుండే భక్తులతో దేవాలయాలు కిక్కిరిసి పోయాయి. సాయంత్రం అయిదు గంటలకు పట్టణ సమీపంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణం సమీపంలో ఉన్న జమ్మిచెట్టు వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధ్యుత్ దీపాల అలంకారం వైభవంగా తీర్చిదిద్దారు. సాయంత్రం అమ్మవారి దేవాలయం నుండి శ్రీకన్యకాపరమేశ్వరీదేవి, ఆంజనేయస్వామి గుడి నుండి శ్రీఆంజనేయస్వామి, గోశాల నుండి స్వామివారు పల్లకిలో జమ్మిచెట్టు వద్ద అత్యధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులతో కలిసి స్వామివార్లు జమ్మిచెట్టు ప్రదక్షణ కన్నులపండువలా సాగింది. రీజినల్ ఫైర్ ఆఫీసర్ ఐ.పి.యస్. స్వామి పాల్గొని దర్శనం చేసుకొని ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఎలాంటి సంఘటనలు చోటు జరగకుండా ఎస్సై ఎన్.వి.రమణ ఆధ్వర్యంలో గట్టి భంధోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైకపా నాయకులు, పట్టణ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిచే అభినంధనలు అందుకున్న ఆర్మీ ఎం.ఎ.నాసీర్



కేంద్ర రక్షణ మంత్రి సమక్షంగా గాన చేస్తున్న సైనికుడు

**వెలుగోడు,అక్టోబర్ 6,ప్రభాతవార్త:** కేంద్ర రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సమక్షంలో ఆర్మీ సైనికుడు గానంతో అలరించి ఆయనతో అభినంధనలు అందుకున్నాడు. దసరా మిళన్‌లో భాగంగా డెహ్రాడూన్ నందు ఆర్మీలో పనిచేస్తున్న వెలుగోడు మండలం బోయరేవుల గ్రామ వాసి ఎం.ఎ.గఫూర్ కుమారుడు ఎం.ఎ.నాసీర్ తన అధ్భుత గానంతో కేంద్ర మంత్రిచే పొందదంపై ఆయన మిత్రులు మాజీ సర్పంచ్ ముంతల విజయబాస్కర్‌రెడ్డి, అన్నెం పార్థసారధిరెడ్డి, శ్రీనివాసగౌడ్, విద్యా కమిటీ చైర్మన్ అచ్చయ్య హార్షం వ్యక్తం చేశారు.

## అంబరాన్నంటిన దసరా సంబరాలు

**జూపాడుబంగ్లా , అక్టోబర్ 6 ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండల వ్యాప్తంగా బుధవారం దసరా సంబరాలు అంబరాన్నంటాయి. మండలంలోని తంగడంచ, జూపాడుబంగ్లా, మండ్లెం, 80.బన్నూరు, పారుమంచాల , తూడిచెర్ల తదితర గ్రామాల్లోని ప్రజలు విజయ దశిమి(దసరా) వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఉదయాన్నే లేచిన ప్రజలు చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా తలంటూ స్నానాలాచరించి కొత్త దుస్తులను ధరించి దసరా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్సవాలు జరిగే వేదికలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జమ్మిచెట్టుకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.